నేటిధాత్రి ®
TELUGU DAILY
Scan QR to hear and read this news in our Netidhatri
Saturday 20-7-2024 Page :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 90 Rs 6.00







# Is BRS Again Transforming InTo TRS?



- Now TRS flourished with 'rose' flutters
- Then Harish entry fetched TRS
- It is the sign of name change of BRS!
- No same sentiment will become useful
- Harish wear the TRS scarf
- There appears great enthusiasm among leaders
- In previous top leadership reluctant to change the name BRS
- Finally it decided to change the name to TRS
- The name TRS fetched politically
- Change of track caused for confusion
- Still that same determination creating trouble
- Those who are coming out of BRS telling the same
- Those who are willing to go out or party also telling the same
- TRS is boon and BRS is bane
- Name change to BRS proved irrelevant
- Still going forward with foolishness will definitely create bad impact
- Second generation shall move along with agitators
- Giving preference to those who are not concerned to Telangana movement created damage.
- Joining the out leaders is the main cause for defeat
- Even now if leadership won't change its stand, it becomes disastrous to the party.
- When TRS changed to BRS...disastrous future decided.
- Even if leadership reluctant to change the name future remain witchcraft
- Still if leaders ship won't change its stand, remaining leaders will leave the party
- If all of them will gone only three will remain
- The awakening now leads to bright future
- Party cadre get filled with enthusiasm

HYDERABAD,NETIDHATHRI:

All of a sudden TRS scarf appeared on the neck of Harish Rao caused very much curiosity among the party leaders. It is not an unexpected action. It must be an indication to the people as well as party leaders about something will happen in future. During party meeting at Sangareddy, all the party leaders wear BRS scarves except Harish Rao. This scarf appeared only on the neck of Harish Rao. Especially on the occasion of auspicious day 'Toli Ekadasi' this incident took place means it is a strong indication about the intention of party leadership. Really speaking two years back TRS scarves kept aside. They are not appearing anywhere in the party. Instead anybody specifically wants to wear it; otherwise TRS scarf will not appear. Now the TRS scarf wore by Harish Rao is not old but new. It is an indication that new TRS scarves are being prepared. In recent KCR continue to remain silent. He is also assuring the party leaders that party will definitely come into power in future. At the same time he is leaving those leaders who want to leave the party. Now preparations are going on to give TRS flavour to the party. That means in near future TRS scarves will adorn the necks of TRS leaders. Recently KTR and Harish Rao went to Delhi and stayed there for some time. During their stay, here some rumours spread that BRS is going to merge with BJP and these two leaders are in negotiations with BJP leaders on this issue. What really happened, these two leaders held discussions with Election Commission regarding the change of BRS again into TRS. After getting green signal from the Commission these two came back to Hyderabad. So, Harish Rao scarf indicates the positive response from the EC to change the party name. On this issue EC may issue an announcement in soon. In this back ground in order to send indication to party cadre Harish Rao might wore this TRS scarf especially on the occasion of 'Toli Eekadasi' festival.

## Enthusiasm among cadre

At this juncture people want something from KCR. Their main desire is that KCR must come into the masses. They want to see KCR who led the Telangana movement. This remains the strong desire of scholars and people. 'Neti Dhatri' also wrote number of stories on this issue. There prevails a slander that KCR supported those MLAs who indulged in so much corrupt practices and gained antagonism among the people. KCR not concentrated on the atrocities made by BRS MLAs in their constituencies. This also caused great debacle for the party. On the other side KCR also kept aside the leaders who participated in Telangana movement. Everybody expected that KCR will visit the families of victims of Telangana movement which never took place. This also created some negative impact on him among the people. He gave top priority to those leaders who came from other parties who didn't participate in Telangana agitation. This was the great mistake committed by KCR. When big accident occurred near Kondagattu causing deaths of many, KCR didn't come out to console the victims and their families. This also one of the reasons for people went against BRS. During 2018 elections he began to say that, the dirt that accumulated since six decades can't be cleaned within five years period. People then believed his stance and voted him to power. On the other side KCR has shown excellent development in Telangana. He constructed the Kaleswaram, solved the electricity problem, renovated the defunct tanks and filled them with water. He also created irrigation facilities to farm lands and transformed the state in to rice bowl. Even he did everything to people, only fault remain him is reluctant to outreach the masses. This fault created negative impact among the people. KCR fell in the trap of Revanth Reddy. Most of the MLAs gained bad name among the people with their corrupt practices. Everybody knows that if they get tickets again defeat is ultimate result. 'Netidhatri' also wrote number of stories cautioning KCR to change MLAs in the coming elections. Instead of awake with all news coming against his MLAs simply took the challenge posed by Revanth to give tickets to existing MLAs and win the elections. This is nothing but trap created by Revanth. KCR simply fell in this trap without taking any steps to change the MLA candidates turned disastrous to the party in the elections. KCR never heed the words of well wishers that Revanth is creating a trap in the form of challenge. At the same time unemployed people turned against him. The problems of Dharani, official's corruption practices, MLAs illegal earning all such things piled up also another cause for the defeat of BRS. After the elections, people expressed their opinion that MLAs may be defeated but KCR will definitely win the elections. KCR is still in the hearts of people. Even now if he comes out and intermingle with masses definitely he will get a chance to regain his strength. At the same time the change of name as TRS will also fetch the party.

## Time has come

Immediately after coming to power KCR announced that TRS is transformed into political party. Immediately after this announcement he faced the allegation that he kept aside the real agitators. That is not true. He gave some posts to those who took part in Telangana movement but he kept aside number of leaders who really fought for the cause of Telangana. That means KCR only gave power to those who remain subservient to him and kept all others outside. At the same time he tantalized the other agitators for ten years without offering them any posts. He gave priority to those Telgangana betrayers and who find fault the Talangana agitation. He gave posts to those who scolded him during Telangana movement. This fact revealed by party leaders so many times. KCR strategy had given some positive results for some time but all the days never remain same. At the same time Telangana people strongly wanted KCR to confined to state. They never supported his intention to take part in National politics. Only KCR can do justice to Telangana. Like him no other leader will think on the welfare of Telangana. The leaders belong the National party shall work according to the instructions given by their high command. KCR frequently told that people only his high command. Then the people never wanted him to go for National politics. Especially people never accepted the decision of KCR to give chance to Telangana betrayals. If KCR had not given chance, Tummala Nageswar Rao might not have political future. Tummala Nageswar Rao is not at all favoured Telangana. He never participated in separate state movement. He never gave statement in favour of Telangana. KCR gave preference to that leader but now he distanced himself to KCR.

## Danam Nagedar also same

Danam nagender gave orders to make lathi charge against the agitators. For such leader KCR gave minister post. If KCR has not given such a chance the political career of Danam Nagendar might have collapsed. KCR fully utilised the services of Ponguleti Sudhakar Reddy and kept him aside. Angered Ponguleti left the party and joined Congress. He also made vow to defeat BRS in Khammam district and succeeded in doing so. If KCR gave tickets to agitators they might have won the elections. KCR brought Puvvada Ajaykumar from Congress and gave him ticket. His leadership turned disastrous for the party in the Khammam. Puvvada Ajay played a key role in making Ponguleti to quit the party. In Warangal district also KCR blindly believed the allegations made against Rajaiah and kept him aside. What happened now? There is no proper leader in the district to fight for the party. Giving preference to Kadiam Srihari caused total collapse of party in Warangal district. Even now KCR has to keep in mind one key factor, that giving chance to real leaders who fought for the cause of Telangana. Institutional development is badly needed and for this purpose proper leaders shall be selected. Instead of making the people and leaders to come towards him, must go into the people is most important for KCR. At-least two days in a week he shall go into the people. If he think, 'now there are no elections, so I will sleep in the house', this attitude cause fatal for the party. Look at Chandrababu. When his party defeated in 2004, he immediately went into the people. Again he faced defeat in 2009. Still he never lost his hope. At that time Telangana announcement came. He went into the people with the slogan of 'United Andhra Pradesh'. In 2014 regained the power in new Andhra Pradesh state. Again in 2019 election he lost the power. At his old age he went to jail. Then his son Lokesh took the 'padayatra' and won with thumping majority in 2024 elections. That is the leadership quality. If KCR continues his attitude not to go into the people, lakhs of real agitators will become squashed. Otherwise they have to look for other ways for their individual growth.

సత్యాన్వేషణ వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

శనివారం 20-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 93 రూ॥ 6.00



నేటిధాత్రి TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999




## అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి :
రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

7 లో





# వచ్చే మూడేళ్లలో పాఠశాలల మరింత బలోపేతం

### ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్, నేటిధాత్రి :
వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలని తెలిపారు. అంగన్‌వాడీ ప్లేస్కూళ్ల తరహాలో మూడో తరగతి వరకు విద్యాబోధనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంగన్‌వాడీ ల్లో విద్యాబోధనకు అదనంగా మరో టీచర్‌ను నియమించాలని కోరారు. నాలుగో తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించాలి. విద్యావేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రభుత్వ, సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.



## రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కేసీఆర్‌దే

- అనేక పథకాలతో వారికి అండగా నిలిచారు
- ఇప్పుడే రైతులు నానా యాతన పడుతున్నారు
- ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత

7 లో



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

- భూముల గుర్తింపు, మౌలిక సదుపాయాల కోసం కార్యాచరణ
- అధికారులతో సమీక్షించిన సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్, నేటిధాత్రి :
రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల

7 లో

# చారాణ కోడికి.. బారాణ మసాలా..!

### కాంగ్రెస్ రుణమాఫీపై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న లక్ష రూపాయాల వరకు రుణమాఫీ చేసినట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. లక్ష రూపాయాల వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించినప్పటికీ.. ఆ లోపు రుణాలు ఉన్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంటల రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్ పంటల రుణమాఫీ చూస్తుంటే చారాణ కోడికి.. బారాణ మసాలా.. అనే సామెత గుర్తుకు వస్తుందని కేటీఆర్ విమర్శించారు.
రుణమాఫీ అయిన రైతుల కన్నా.. కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు.. రైతుమాఫీ పథకానికి మరణ శాసనాలు అయ్యాయని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రుణమాఫీ కాక అంతులేని ఆందోళనలో ఉన్న సమయంలో ఈ సంబురాలు ఎందుకు..? అని కేటీఆర్ ప్రశ్నించారు. మభ్యపెట్టే మీ పాలన గురించి.. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇంతకాలం.. అటెన్షన్ డైవర్షన్..! ఇప్పుడేమో.. ఫండ్స్ డైవర్షన్..!! అంటూ కేటీఆర్ సెటైర్లు వేశారు.




## తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా

- ప్రభుత్వం అంగీకరించిందన్న ఎంపీ మల్లు రవి

7 లో



## వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

- గిట్టుబాటు ధరలు కూడా కల్పించని కేసీఆర్
- రైతులకు రుణామఫీ ఏకకాలంలో చేసిన ఘనత మాదే
- రాష్ట్రంలో ఆయిల్ పామ్‌కు మంచి అవకాశాలు
- జిల్లా పర్యటనలో మంత్రులు తుమ్మల, పొన్నం, శ్రీధర్ బాబు

7 లో

## ప్రకటనల పేరుతో ప్రజాధనం వృధా

- ఏకమొత్తంలో 2 లక్షల మాఫీపై చిత్తశుద్ధి ఏదీ
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివేకా, కోవా లక్ష్మి

హైదరాబాద్, నేటిధాత్రి :
రేవంత్ ప్రభుత్వం ప్రకటనల పేరుతో ప్రజా ధనాన్ని ఎందుకు వృథా చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ప్రశ్నించారు. ఒకే సారి 2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట

7 లో

## కేసీఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

- ఏడు లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిన ఘనుడు
- అరచాక పాలన సాగించిన కేసీఆర్ : పొంగులేటి

కరీంనగర్, నేటిధాత్రి :
కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్‌గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని

7 లో





## రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చింది

### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, నేటిధాత్రి :
రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఒకేసారి

7 లో

## 8కోట్ల ఉద్యోగాల సృష్టి..మరో ట్రాష్

### ప్రధాని మోడీ ప్రకటనపై ఖర్గే మండిపాటు

న్యూఢిల్లీ, నేటిధాత్రి :
ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్లు 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఏ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం



7 లో

## ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, నేటిధాత్రి :
తెలంగాణలో ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు జరిగింది. వెబ్‌సైట్‌లో విద్యార్థులకు అలాట్‌మెంట్ ఆర్డర్లు అందుబాటులో ఉన్నాయి. 96 వేల మందికి పైగా విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. కన్వీనర్ కోటాలో 72,741 ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. క్యాండిడేట్ లాగిన్ ద్వారా సీటు



అలాట్‌మెంట్ ఆర్డర్ కాపీని పొందొచ్చు. లాగిన్ ఐడీ, ఎప్‌సెట్ హాల్ టికెట్ నంబర్, పాస్‌వర్డ్,

7 లో

## లబ్ధిదారులకు త్వరలో కొత్త రేషన్ కార్డులు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్:జులై 19
తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల లో 25 వేల కోట్ల రైతు రుణమాఫీ మాత్రమే చేస్తే. కాంగ్రెస్ 8 నెలల్లోనే 31 వేల కోట్ల రైతు రుణం తీర్చబో తోందన్నారు. శుక్రవారం రెవెన్యూ అధికా రులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.మాట్లాడుతూ..తెల్ల రేషన్ కార్డుతో సంబం ధం లేకుండా ఇక నుంచి ఆరోగ్యశ్రీ అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులను వేర్వేరుగా ఇస్తున్నట్లు చెప్పా రు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సైతం ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకు సంబంధించిన విధివిధానాలను త్వరలో వెల్లడిస్తామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..



## వాయుగుండంగా మారిన అల్పపీడనం...

### ఐదుజిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

హైదరాబాద్, నేటిధాత్రి :
ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా



7 లో





తాజాగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు.

# 250 మంది హెూం గార్డుల దీన గాథ

# సీఎం రేవంత్ వీరి బతుకులు మీరైనా మార్చండి

## ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగులు ...సొంత రాష్ట్రంలో నిరుద్యోగులు


చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888






- జై తెలంగాణ అన్నందుకు ఊడిన కొలువులు.
- తెలంగాణ వచ్చినా తరిగి ఫోస్టింగులు రాని నిర్భాగ్యులు.
- ఒకప్పుడు హెూం గార్డులు...కొలువులు పోయి వీధిన పడ్డారు.
- కొలువులిస్తామని చెప్పి కేసిఆర్ మోసం చేశారు.
- వారి జీవితాలు నిలబెట్టండి.
- ఎన్నో ఏళ్ల ఎదురుచూస్తున్నారు కనికరించండి.
- గత ప్రభుత్వం ఆదుకుంటామని మోసం చేసింది.
- జై తెలంగాణ అన్నందుకు వారి జీవితాలకు చీకటి మిగిలింది.
- కాంగ్రెస్ వస్తే మా బతుకులు మారుతాయని ఆశించారు.
- కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడ్డారు.
- వాళ్లు అండగా వుంటామని మాటిచ్చారు.
- గత పాలకులు వాళ్లను పదేళ్లు తిప్పుకున్నారు.
- ఇదిగో..అదిగో అని వారి జీవితాలతో ఆడుకున్నారు.
- ఇక మీ మీదే ఆశ...మీరే వాళ్లకు భరోసా!
- ప్రతిపక్షంలో వున్నప్పుడు సహకరించింది మీరు.
- అప్పుడు అసెంబ్లీలో చర్చకు తెచ్చారు.
- కాళ్లరిగేలా తిరిగి అలసిపోయారు. కనికరించండి.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే ఆశలు పెట్టుకొని బతుకుతున్నారు.
- గతంలో నేటిధాత్రిలో అనేక సార్లు రాయడం జరిగింది.
- రాసిన ప్రతిసారీ గత పాలకులు ఆదుకుంటామన్నారు. మోసం చేశారు.
- కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు అప్పటి పాలకులను నిలదీసింది.
- వారి జీవితాలను నిలబెట్టాలని కోరింది.
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రస్తావించారు.
- మంత్రి సీతక్క గతంలో పాలకుల దృష్టికి తీసుకెళ్లారు.
- పిసిసి. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు.
- వాళ్లకు న్యాయం జరగాలని కోరారు.
- తాజాగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు.
- ఇంకా తిరగడానికి వారిలో జీవం లేదు.
- **తనువు చాలించాలని కూడా ఓ అభాగ్యుడు ప్రయత్నం చేశాడు.**



నేటిధాత్రి

జిల్లాల అనుబంధం

# గుజరాత్‌లో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



**డేస్క్, నేటిధాత్రి:** వరుస రైలు ప్రమాదాలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. యూపీలో ఇటీవలి రైలు ప్రమాద ఘటన మరువకముందే గుజరాత్‌లో మరో ప్రమాదం చోటుచేసుకుంది. వల్సాద్‌లో శుక్రవారం సాయంత్రం గూడ్స్ ట్రైన్ వ్యాగన్ పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారు. వర్షం కారణంగా సహాయ చర్యలకు ఆటంకం ఏర్పడింది. ప్రమాదానికి గల కారణాలతో పాటు పూర్తి వివరాలు వెలుగుచూడాల్సి ఉంది. ప్రాథమిక దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెల్లడవుతాయని అధికారులు చెబుతున్నారు.

# జలమయంలో మహా మండలం

- ♦ మండలంలోని అనేక గ్రామాలను చుట్టుముట్టిన వరద నీరు.
- ♦ ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో కారుస్తున్న బంగ్లాలు, ఇబ్బంది పడుతున్న విద్యార్థులు హాజరుకాని శాతం.
- ♦ బొమ్మ పూర్ ఆరోగ్య కేంద్రంలో భారీ వరద నీరు తడిసిన మందులు.
- ♦ కాళేశ్వరంలో భారీగా పెరిగిన గోదావరి నీటి ప్రవాహం.
- ♦ ఉమ్మడి మండలంలోని ప్రధాన చెరువులు వరద నీటితో నిండిపోయి కట్టలు తెగే ప్రమాదం.
- ♦ పలివెల మండల అనేక గ్రామాల్లో ఇండ్ల వరకు చేరిన వరద నీరు,
- ♦ మండలంలో పర్యటించిన కలెక్టర్, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన.
- ♦ శుక్రవారం ఉదయం ఆగిన వర్షం, ఊపిరి పీల్చుకున్న ఉమ్మడి మండల వాసులు, కమ్ముకొని ఉన్న మబ్బులు కొనసాగుతున్న చినుకులు.



డిగ్రీ కళాశాలలో కురుస్తున్న భవనం



జూనియర్ కళాశాల ఆర్ ఓ వాటర్ ప్లాంట్ గదిలో వర్షపు నీరు.



చెరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



మండల కేంద్రంలో ఇంట్లో వచ్చిన వర్షనీరును ఎత్తివేస్తున్న మహిళ



జూనియర్ కళాశాల అంతస్తు పై ఆగి ఉన్న వర్షపు నీరు



బొమ్మ పూర్ పి హెచ్ సి సబ్ సెంటర్లో తడిసిన ఔషధాలు

**మహాదేవపూర్, నేటిధాత్రి:**
గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా మహాదేవపూర్ ఉమ్మడి మండలం వరద తాకిడికి గురికావడం జరిగింది. ఈ క్రమంలో గత రెండు రోజుల నుంచి ఏడతెరపకుండా కురుస్తున్న భారీ వర్షానికి ఉమ్మడి మండలం అంతా జలమయంగా మారింది. మహాదేవపూర్ పలిమెల రెండు మండలాల్లో 145.6 శాతం భారీ వర్షపాతం నమోదు కావడం కావడంతో మండలంలోని చెరువులు కుంటలు వరద నీటితో నిండిపోయి కట్టలు తెగే అంతవరకు ప్రమాద స్థాయి చేరుకున్నాయి, అంతేకాకుండా మండలంలోని అనేక గ్రామాల్లో వరద నీరు ఇండ్ల వరకు చేరి పలు ఇండ్లల్లో కూడా వరద నీరు చేరడం అర్ధరాత్రి వరకు గ్రామాల్ల ప్రజలు మేల్కొని ఉండే పరిస్థితి నెలకొంది, ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో భవనాల నుంచి మీరు కారణం చుట్టుపక్కల భారీగా వరద నీరు చేరడం విద్యార్థులకు అనేక ఇబ్బందులకు పడక తప్పలేదు, మండలంలోని బొమ్మ పూర్ పీహెచ్సీలో భారీ వర్ధనీరు చేరి ఔషధాలు తడిసి పోవడం జరిగింది. వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలో 69.6 శాతం వర్షపాతం నమోదు కాగా మహదేవ్పూర్ మండలం పరిమళ మండలాలు కలుపుకొని 145.5% భారీ వర్షం కురవడంతో ఉమ్మడి మండలమంతా జలదిగ్బంధంలోకి మారిపోయింది. ఆదివాసి ఆదివారం నుండి కురుస్తున్న వర్షాలు ఒకవైపు అయితే, బుధ మరియు గురువారం కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి మండల ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టింది. మహాదేవపూర్ ఉమ్మడి మండల సరిహద్దు గోదావరి ఆనుకొని ఉండడం భారీగా కురిసిన వర్షాల కారణంగా వరద నీరు గోదావరిలో పెద్ద మొత్తంలో రావడంతో పరిమళ మండలంలోని పంకేన,లెంకల్ గడ్డ, పెద్దంపేట, బోడయిగూడెం, ముకునూర్ ,నీలంపల్లి, తోపాటు మహాదేవపూర్ మండల కేంద్రంలోని గొల్లవాడ సమీపం వరకు భారీగా వరద నీరు రావడం జరిగింది. మండలంలోని అన్నారం మద్దులపల్లి పలుగుల సంద్రు పెల్లి గ్రామాలకు ఆనుకొని ఉన్న చెరువులు వరద నీటితో పొంగిపోతున్న క్రమంలో రాకపోకలకు గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. ఉమ్మడి మండలంలోని గోదావరి పరివాహక గ్రామాల్లో ఒకవైపు గోదావరి వరద నీరు మరోవైపు ఉప్పొంగుతున్న చెరువుల వంతెనల వరదనీరు గ్రామాల్లో చుట్టూ ముట్టి గురువారం ఉదయం నుండి రాత్రి వరకు గ్రామాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా వరద నీటి ప్రవాహాన్ని చెరువులు మరియు వంతెనల వైపు మళ్లించే పనిలో పడ్డారు అలాగే పలు గృహాల్లో మీరు చేరడంతో రాత్రంతా నీటిని తీసివేసే పనిలో ఉన్నారు అనేక ప్రజలు. ఉమ్మడి మండలంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలు మండల కేంద్రంలోని జూనియర్ మరియు డిగ్రీ కళాశాల పరిస్థితి మరి దీనంగా మారింది, రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీ భవనం పెద్ద మొత్తంలో కూరువడంతో కళాశాలల తరగతి గదుల్లో వరద నీరు రావడంతో విద్యార్థులు కూర్చునే పరిస్థితి లేకపోవడంతో అనేకమంది విద్యార్థులు కళాశాల కు గైహాజరు కావడం జరిగింది. అంతేకాకుండా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైతే ఒకవైపు మరమ్మతు పనులు పూర్తి కాకపోవడంతో వర్షపు నీటి ప్రభావం తరగతి గదిలోకి ఏకంగా ప్రవేశించడం, పాఠశాలల ఆవరణలు చెరువులను తలపిస్తున్నాయి. మరోవైపు వసతి గృహాల పరిస్థితి మరింత దీనస్థితిలోకి మారిపోయింది మండలంలోని ఉన్నటువంటి వసతి గృహాలు పురాతన భవనాలు కావడంతో పెద్ద మొత్తంలో భవనాలకు పగుళ్లు ఉండడం భారీగా కురిసిన వర్షానికి విద్యార్థుల గదులతో పాటు వసతి గృహాల బయట పరిస్థితి కూడా చెరువులను తలపిస్తున్నాయి, వసతి గృహాల్లో పరిశుభ్రత లేకపోవడం వర్షపు నీరు వరద ద్వారా వచ్చిన చెత్త చెదారం అంతా వసతి గృహాల చుట్టుపక్కల పేర్కొంది. మండలంలోని బొమ్మపూర్ ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్లో భారీగా వరద నీరు చేరి లోపట ఉన్న ఔషధాలు పెద్ద మొత్తంలో తడిసిపోవడం జరిగింది. మండలంలోని కాళేశ్వరం వద్ద గోదావరి లో భారీగా వరద నీరు తీరడంతో మెట్ల వరకు నీరు చేరడం జరిగింది, మహదేపూర్ మండలంలోని బొమ్మ పూర్ శివారు వద్ద ఉన్న మందిరం చెరువు కూతకు గురై ఉంది, అలాగే ఎస్సీ కాలనీ వద్ద కల్వర్టు కు ప్రమాదం పొంచి ఉంది, మరోవైపు పెద్దంపేట వాగు భారీగా వరద నీటితో ఉప్పొంగడం జరుగుతుంది. అంతేకాకుండా మండలంలోని ఎర్ర చెరువు, మందరి చెరువు ఇప్పటికే భారీగా వరద నీరు చేరి ఉంది. రెండు రోజులుగా భారీ వర్షాలకు ఉమ్మడి మండల ప్రజలు బిక్కుబిక్కుమంటున్న క్రమంలో శుక్రవారం ఉదయం నుండి వర్ష ప్రభావం తగ్గిపోవడంతో ఉమ్మడి మండల ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు, కానీ మేఘాలు మాత్రం కమ్మి ఉంధి, సాధారణ వర్షం చినుకులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి, రేపు లేదా రాత్రి వర్షం కురిసే పరిస్థితి ఉన్నట్టుగా స్పష్టమైన సంకేతాలు ఉన్నాయి. శుక్రవారం రోజు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మండలంలో పర్యటించారు జరిగింది. పలు చెరువులు, కుంటలను కలెక్టర్ ప్రత్యేకంగా సందర్శించారు, ఇరిగేషన్ అధికారులతో కుంటలు మరియు చెరువులు అలాగే కలువట్ల మరమ్మత్తు కొరకు అధికారులకు ఆదేశించారు. మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడం జరిగిందని చెరువులు కుంట పై అధికారులు నిరంతర దిగావుంచి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, ఏదైనా సమస్య తలెత్తితే సమాచారం ఇవ్వాలని అధికారులకు అన్నారు. రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాల సూచన నేపథ్యంలో చెరువులు కుంటల కోతలు పరిశీలించి తక్షణ చర్యలు అలాగే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలకు సంబంధించిన ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుటకు పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల ప్రభావం తగ్గి వరకు అధికారులు అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షించాలని, శిలా అవస్థలో ఉన్న గృహాలను వంగిపోయిన విద్యుత్ స్తంభాలు వృక్షాలు నుండి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు.

# కలెక్టర్ కుమార్ దీపక్ ని కలిసిన గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులు



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండల్ లోని నేషనల్ గ్రీన్ హైవే వివిధ గ్రామాల భూ బాధితులు శుక్రవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ని కలవడం జరిగింది. మంచిర్యాల జిల్లా కలెక్టర్ భూనిర్వాసితులను మరియు గ్రీన్ హైవే సంబంధించిన అధికారులను పిలిపించి ముఖాముఖి మాట్లాడించారు. అదేవిధంగా జైపూర్ మండల పరిధిలోని ఇందారం ఓసి కింద భూములు కోల్పోయిన వారికి 24 లక్షల 60000 నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. మరియు కిష్టాపూర్ లోని అంజనిపుత్ర వెంచర్స్ పెట్టి గజాన 3000 నుండి 5000 వరకు భూములను అమ్ముతున్నరు. అని ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు మరియు భుమి కోల్పోయిన రైతులకు ఎనిమిది లక్షలు ఇవ్వడం అన్యాయమని ఎకరాన 50 లక్షలు ఇవ్వాలని భూ నిర్వాసితులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూభాధితులకు న్యాయం చేస్తానని బాదితుల అందరి నుండి అప్లికేషన్స్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావరు సుందిల్ల మల్లేష్, ఇప్పలపల్లి బాపు,జనార్దన్ రెడ్డి, రామారావు, సుందిళ్ల తిరుపతి, పంచిక శంకర్, బల్ల మెలిగి,కౌటం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తంగళ్ళపల్లి నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండల లో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ రైతులను అన్నదాతలను ఆదుకోవాలని ఉద్దేశంతో పార్టీ ప్రవేశపెట్టిన రుణమాఫీ కార్యక్రమం చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించామనీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అటు ఉమ్మడి రాష్ట్రంలో ఇటు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో ఇంత భారీ ఎత్తున రుణమాఫీ జరగడం ఇదే తొలిసారి అని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఆదుకోవడానికి మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుం





దని తెలియజేస్తూ అలాగే జిల్లెల్ల క్రాసింగ్ రోడ్డు వద్ద చుట్టుపక్క గ్రామా రైతుల కలిసి సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగిందని అక్కడినుండి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఇట్టి కార్యక్రమంలో జిల్లా మండల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తెలియజేశారు

# మానవత్వం చాటుకున్న చేర్యాల సిఐ ఎల్ శ్రీను

**చేర్యాల, నేటిదాత్రి:**
చేర్యాల పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర స్పృహ తప్పి రోడ్డుపై పడిపోయిన వ్యక్తిని చూసి పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలించి చేర్యాల సిఐ ఎల్ శ్రీను మానవత్వాన్ని చాటారు వివరాల్లోకెళ్తే బొంగు తిరుపతి రెడ్డి వయస్సు 46 సంవత్సంములు గ్రామం కిష్టంపేట, మండలం కొము రవెల్లి, అతను చేర్యాల హైవే రోడ్డు పై మూర్ఛతో కింద పడిపోగా అదే సమయంలో సిద్దిపేట నుండి చేర్యాల వెళుతున్న చేర్యాల సీఐ ఎల్. శ్రీను, వెంటనే వాహనాన్ని ఆపి పోలీసు వాహనంలో అట్టి వ్యక్తిని తీసుకొని వెళ్లి చేర్యాల ప్రభుత్వ ఆసు




పత్రిలో డాక్టర్ కు చూపించి వారి బంధువులకు సమాచారం అందించారు వారు వచ్చిన తర్వాత వారికి అప్పగించి మానవత్వాన్ని చాటారు ఈ సందర్భంగా చేర్యాల సిఐ ఎల్ శ్రీను. అందరూ అభినందించారు

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం

**నడికూడ, నేటిధాత్రి:**
మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ అంగన్వాడి కేంద్రం 2 సెంటర్ పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్వచ్ఛ అంగన్వాడి పేరిట అంగన్వాడి కేంద్రాన్ని శుభ్రపరిచి సెంటర్ ఆవరణలో కిచెన్ గార్డెన్ కి సంబంధించి కొన్ని కూరగాయల చెట్లు నాటడం జరిగింది. పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కలిగించేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకై ఈ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కోడెపాక సుప్రియ, ఆయా జన్ను వనజ,ఆశ వర్కర్ కొడెపాక కోమల, తల్లులు,పిల్లలు పాల్గొని విజయవం




తంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలకు కట్టుబడి ఉంటుంది

♦ కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నీలాల సమ్మయ్య

**కాటారం, నేటిధాత్రి:**
కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారెంటీల పథకాలకు కట్టుబడి ఉంటుందని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి నీలాల సమ్మయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీలాల సమ్మయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు సంబంధించిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కటి అమలుపరుస్తూ ప్రజల చెంతకు తీసుకువస్తుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సరఫరా 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ ఇవ్వడంతోపాటు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించి అమలుప రిచిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని



పేర్కొన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రైతాంగం రుణపడి ఉంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులతో పాటు కాంగ్రెస్ పార్టీ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
20-07-2024 శనివారం

## టీ హబ్‌తో తమిళనాడు టెక్నాలజీ హబ్ ఒప్పందం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
టీ హబ్‌తో తమిళనాడు టెక్నాలజీ హబ్ సంస్థ వ్యూహాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా దేశ వ్యాప్తంగా ఆవిష్కరణలను పెంపొందించడానికి, స్టార్టప్ కార్యకలాపాలను పురోగతిని పెంచడానికి అవసరమైన వాతావ రణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఇరు సంస్థలు కలిసి పనిచేస్తామని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. పట్టణ ప్రాంతాల నుంచి మొదలు కొని గ్రామీణ ప్రాంతాల్లో ఆవిష్కరణలు చేయాలన్న ఆలోచనల యువతలో బాగా పెరిగింది.
అలాంటి వారిని ప్రోత్సహించి, వారి ఆలోచనలను వ్యాపార నమూనా రూపొందించేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక, మార్గనిర్దేశం ఇచ్చేలా రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నామని తెలిపారు. దేశంలో మరిన్ని కొత్త ఆవిష్కరణలు రావడంలో ఈ ఒప్పందం కీలకమైన మైలు రాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# జర్నలిస్టు ముసుగులో 'మెడికల్' మాఫియా – 2





బాధితుడు సంగేపు నరేష్..


ప్రముఖ వైదురాలు ఇచ్చిన చెల్లని చెక్..


పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు .. అందుకు సంబంధించిన ధ్రువపత్రం.

- ఆయనకు అండగా ఆమే..!
- జర్నలిస్టులను హేళన చేస్తూ వ్యాఖ్యలు
- సివిల్ దందాలో ఆ ఘనుడే అంతా తానై..

**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలో జర్నలిస్టు ముసుగులో మెడికల్ మాఫియా దందా రోజుకు పేట్రేగిపోతున్నది. తన మెడికల్ ఏజెన్సీలో మందులు కొనుగోలు చేయని మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్స్పెక్టర్‌తో తనిఖీలు నిర్వహించి రివేంజ్ తీర్చుకుంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనకు సంబంధించిన మెడికల్ దందాలోనే కాకుండా పలు ప్రైవేట్ ఆస్పత్రులలో సెటిల్మెంట్లు చేస్తూ ఒక సెట్లర్ మారాడు అనడంలో సందేహం లేదు. మెడికల్ మాఫినే కాకుండా సివిల్ దందాలు తలదూర్చి ఒక ప్రముఖ ప్రభుత్వ వైద్యురాలకు వత్తాసు పలుకుతూ బాధితులను బెదిరిస్తున్నాడు ఈ ఘనుడు. నర్సంపేట పట్టణానికి చెందిన ఓ వైద్యురాలు జర్నలిస్టులను హేళన చేస్తూ డబ్బులు ఇవ్వకపోతేనే వార్తలు రాస్తున్నారు అని వ్యాఖ్యాలు చేస్తూ ఆ వ్యక్తికి సపోర్ట్‌గా మాట్లాడడం పట్ల ఆమెపై పలువురు జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 60 ఏళ్ల పైబడి చరిత్ర కలిగిన ఒక ప్రముఖ పత్రికలో నర్సంపేట ప్రతినిధిగా పనిచేసిన ఈ మెడికల్ మాఫియా ఒక సంవత్సరం పాటు 'వికసిం చాడు."ఒక విలేకరి ముసుగులో తన మెడికల్ మాఫియాను ఒక డాన్ గా ఎదగాలని


17-07-2024
జర్నలిస్టు ముసుగులో 'మెడికల్' మాఫియా
నేటిధాత్రి

పలు ఆస్పత్రులపై వార్తా కథనాలు రాశాడని ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. నర్సంపేట పట్టణానికి చెందిన సంగెపు నరేష్ అనే యువకుడు తన తండ్రి జయప్రకాష్ నర్సంపేట పట్టణానికి చెందిన ఒక ప్రముఖ ప్రభుత్వ వైద్యురాలకు పట్టణ శివారులోని తన భూమిని విక్రయించాడు. రిజిస్ట్రేషన్ చేయకముందే ఆయన చనిపోయాడు. అందుకు ఇచ్చిన వీలునామ ప్రకారం సంబంధించిన రిజిస్ట్రేషన్ చేయించేందుకు ఈ మెడికల్ మాఫియా ఘనుడే సెటిల్ చేశాడు. భూమి విక్రయించిన యువకునికి బ్యాలెన్స్ ఉన్న డబ్బులు ఇచ్చే క్రమంలో వైద్యురాలు డబ్బులకు బదులుగా చెక్కు ఇచ్చింది. సదరు వ్యక్తి చెక్ ను బ్యాంకులో వేయగా వైద్యురాలి సంతకం మ్యాచింగ్ కాకపోవడంతో బ్యాంక్ అధికారులు డిఫాల్ట్ సిగ్నేచర్ అని ధృవీకరణ పత్రాన్ని బాధితుడికి ఇచ్చారు. చెక్ రాసి ఇచ్చిన వైద్యురాలి వద్దకు బాధితుడు వెళ్లగా జర్నలిస్టు అండతో ఎగకొట్టే ప్రయత్నం చేసింది. అది గమనించిన వ్యక్తి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి చీటింగ్ కేసు పెట్టగా వైద్యురాలికి అండగా ఉన్న జర్నలిస్టు పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టిన బాధితునికి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఇప్పుడు ఆ ఆడియో కాస్త వాట్సాప్, ఇతర సోషల్ మీడి యాలలో వైరల్‌గా మారింది. దీంతో ఈ విషయం నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## రైతాంగ సమస్యలపై ప్రభుత్వం పరిష్కరించాలి

అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్.

**నర్సంపేట, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో అఖిల భారత కూలి సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మొగిలి ప్రతాపరెడ్డి, భాస్కర్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకారం రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. రైతుల వ్యవసాయ పరికరాలు మొత్తం సబ్సిడీ ద్వారా అందించాలని,




ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అను సంబంధించి కూలీలను ఉపాధి హామీ పథకం ద్వారా అందించాలని పేర్కొన్నారు. వ్యవసాయ ఎరువులు విత్తనాలు సబ్సిడీలో అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆబర్ల రాజన్న, కోడి సోమన్న,ఊట్ల నాయక్, రామ్మూర్తి, సొమ్మన్న, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు భాద్యతగా చెట్లు పెంచాలి

గ్లోబల్ మెడ్ లా సంస్థ ఫౌండర్ మట్టేపెల్లి అభిషేక్.

**హసన్ పర్తి, నేటిధాత్రి :**
సమాజ శ్రేయస్సుకై ప్రతి పౌరుడు భాద్యతగా చెట్లు పెంచాలని గ్లోబల్ మెడ్ లా సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ మట్టేపెల్లి అభిషేక్ అన్నారు. హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఆదర్శ లా కాలేజీ ఎఫ్ 3 ఫెస్ట్ కార్యక్రమంలో సేవ్ నేచర్ – సేవ్ ఫ్యూచర్ నినాదంతో మొక్కలు పెంచడం అందరు అలవాటు చేసుకోవాలని వారు కోరారు. హన్మకొండ జిల్లా న్యాయమూర్తి చి.హెచ్ రమేష్ బాబు సంస్థ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్లోబల్ మెడ్ లా సంస్థ ద్వారా ప్రతి పౌరుడిని మేల్కొలుపుతామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామంలో మెడికల్,




న్యాయ అవగాహనా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో లా కాలేజి ఛైర్మెన్ బూర విద్యాసాగర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతంగి రమేష్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ పారా క్రీడాకారులను ప్రోత్సహించాలి

పారా క్రీడాకారులను అభినందించిన పారా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గడిపేల్లి ప్రశాంత్






**ఎన్జిఓఎస్ కాలనీ (హనుమకొండ), నేటిధాత్రి:**
పారా అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆద్వర్యం లో బెంగళూరు లో 13 వ జూనియర్ మరియు సబ్ – జూనియర్ జాతీయ స్థాయి పారా అథ్లెటిక్ చాంపియన్షిప్ 15 జూలై నుండి 17 జూలై 2024 వరకూ జరిగాయి . ఈ పారా అథ్లెటిక్ చాంపియన్ షిప్ కి తెలంగాణ పారా అథ్లెటిక్ టీం 15 మంది జూనియర్స్ మరియు సబ్ జూనియర్స్ అథ్లేట్స్ మరియు ముగ్గురు కోచ్ లు మరియు ఇద్దరు మేనేజర్లు ప్రాతినిధ్యం వహించి తెలంగాణ రాష్ట్రానికి 12 మెడల్స్ తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గడిపల్లీ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ కు పేరు తీసుకొస్తున్న పారా క్రీడాకారులను అభినందించి, ప్రభుత్వం గుర్తించి పారా క్రీడాకారులను ప్రోత్సహించాలి అని తెలిపారు..

1. అకిరా నందన్ (టీ –38) విభాగం లో 2 గోల్డ్ మెడల్స్ 1500%ఎ% మరియు 400%ఎ% రన్
2. రిషిత (%ు%–46) విభాగం 2బ్రంజ్ మెడల్స్ %ఱ%400 రన్ మరియూ 1500 రన్
3. లోకేష్ (ఫ్ –47) విభాగం షార్ట్ పుట్ లో గోల్డ్ మెడల్ , డిస్కస్ త్రో లో సిల్వర్ మెడల్ సాధించారు
4. వైష్ణవి (టీ/ఫ్ ) విభాగం లో డిస్కస్ త్రో లో బ్రంజ్ మెడల్ మరియూ షార్ట్ పుట్ బ్రాంజ్ మెడల్ సాధించారు
5. దేవేంద్ర (టీ/ఫ్ 47) విభాగం లో గోల్డ్ మెడల్ డిస్కస్ త్రో లో మరియు బ్రోంజ్ మెడల్ షాట్ ప్యూట్‌లో సంధించారు.
6. గణపతి (%ు% –12 ) విభాగం మొత్తం గోల్డ్–5,సిల్వర్–1,బ్రాంజ్–6

తెలంగాణ పారా స్పోర్ట్స్ క్రీడాకారులు జాతీయ పతాకాలు సంధించారు అని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రెటరీ గాడిపల్లి ప్రశాంత్ తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమం సభ్యుడు మరియు కో ఆపరేటివ్ ఛైర్మన్ వీరయ్య ,పారా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షురాలు మరియు పారా స్పోర్ట్స్ అధ్యక్షుడు సింగారపు బాబు మరియు సంజీవయ్య ,కాల్వ అనిల్, చల్లా పవన్ గారూ,తడ మురళీ ,నూజ రాజు,నరేష్ యాదవ్, మహేష్ దేరవత్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, సురేష్, తుల్జా క్రీడాకారులకి అభినందనలు తెలిపారు..

## నవ సమాజ నిర్మాణం ఉపాధ్యాయులకే సాధ్యం

పి యస్ వి న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల సుమన్

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంబేద్కర్ ఆలోచన పరులు పోరిక ఉదయ్ సింగ్ బదిలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పి యస్ వి న్యూస్ ఎండి సామాజిక ఉద్యమకారుడు పెండ్యాల సుమన్ హాజరై ప్రసంగించారు. ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు తో పాటు సంస్కారం, విద్యతో పాటే విలువలు నేర్పించాలన్నారు. ముఖ్యంగా వ్యక్తిత్వం మానవత్వం,మానవీయ విలువలు పెంపొందించుటలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయంగా ఉండాలన్నారు. నూతన నవ సమాజ నిర్మాణం ఉపాధ్యాయులకే సాధ్యం



అన్నారు. ప్రతి ఉపాధ్యాయులు మానవత్వం, సామాజిక బాధ్యత తో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు పునాదులు వేయాలన్నారు. అనంతరం ఉదయ్ సింగ్ బదిలీ అయినా సందర్భంగా విద్యార్థులకి హ్యాండ్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ చేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొల్లం శ్రీనివాస్,విశ్వనాథం,రమేష్ ఠాకూర్ ,రాము, రమ సుజాత అంగన్వాడీ టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు..

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

సీఐ క్రాంతికుమార్



**పరకాల, నేటిధాత్రి :**
రాష్ట్రవ్యాప్తంగా రైతులకు లక్షన్నర రూపాయల నుండి 2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేసిన సందర్భంగా రైతులు ఆనందంతో మునిగి తేలుతున్నారని,ఇదే అదునుగా భావించి సైబర్ కేటుగాళ్లు రైతుల అకౌంట్ ను హాక్ చేసే ప్రమాదం ఉందని ప్రతి రైతు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని పరకాల సీఐ అన్నారు.రైతులకు వాట్సాప్ ద్వారా గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా ఎలాంటి మెసేజ్లు, ఓటిపిలు వచ్చినా ఎవరితో పంచుకోకుండా జాగ్రత్త పాటించాలని,ఏదైనా సైబర్ బారిన పడితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లో ఫిర్యాదు చేయండని పరకాల సీఐ క్రాంతి కుమార్ రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులను సన్మానం

డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి.



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట ఆర్టీసీ డిపోలో లక్షే లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరచి ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిన ఉగ్యోగులను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి శుక్రవారం ఘనంగా సన్మానం చేసి, పురస్కార పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎం ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధి లక్ష్యంగా సిబ్బంది పనిచేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఎంఎఫ్ ప్రభాకర్, సూపరవైజర్ డిఎస్ నారాయణజ్ ఉగ్యోగులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక పర్యటన

నెక్కొండలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్

**నెక్కొండ, నేటిధాత్రి:**
శుక్రవారం నెక్కొండ మండలంలోని కలెక్టర్ సత్య శారదా దేవి మండలంలోని మారుమూల గ్రామాలలో ఆకస్మిక విస్తృతంగా పర్యటించారు, మండలంలోని బొల్లి కొండ, నెక్కొండ లోని ప్రాథమిక వైద్యశాల అలాగే అప్పారావుపేట పాఠశాల అంగన్వాడి సెంటర్ గ్రామాల్లోని అంగన్వాడి సెంటర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పాఠశాలలకు అంగన్వాడి సెంటర్లకు మౌలిక వసతులు కల్పించాలని ఎలాంటి లోపల లేకుండా పోస్టిక్ ఆహారం ఎదిగే పిల్లలకు అందించాలని సూచించారు. తోపనపల్లి రైతు వేదికలో మహిళా సంఘాల సమావేశంకి ఆకస్మికంగా హాజరై వారి పొదుపుల పనితీరును పరిశీలించారు. ఆర్థికంగా మహిళలు ఎంతో ఎత్తుకు ఎదగాలని దీంతో పాటు చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని



వ్యాధుల నివారణకు ప్రతి కుటుంబంలో మహిళే కీలక పాత్ర పోషించాలని ఆమె సూచించారు. పలు గ్రామాల్లో పాఠశాలలో అంగన్వాడి సెంటర్ల లో సిబ్బంది పనితీరు పై ఒక కింత అసహనాన్ని వ్యక్తం చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన దరఖాస్తుల్లో ఉచిత కరెంటు గ్యాస్ తదితర లు రానివారు మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్నా గ్రామంలో ఆధారకాస్తుల సెంటర్ ను పరిశీలించారు పలు సూచన చేశారు. కలెక్టర్ వెంటా తాసిల్దార్ రాజకుమార్, ఎంపీడీవో వీరేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, అయాగ్రామాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదా ఘాతంతో వృద్ధురాలు మృతి



**నర్సంపేట, నేటిధాత్రి :**
విద్యుత్ ఘాతంతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన దుగ్గొండి మండలం పొనకల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. మృతురాలు అమృత భాయ్ (65) శుక్రవారం సాయంత్రం కూలి పనులు ముగించుకొని ఇంటికి వచ్చింది. ఇంటి వద్ద ఉన్న కరెంటు స్విచ్ ఆన్ చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందింది. మృతురాలికి కుమారుడు నర్సింగారావు ఉన్నారు.

## ఓఆర్ఆర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ముగ్గురు విద్యార్థులు మృతి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
కుత్బుల్లాపూర్ దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. స్కోడా కారులో వీఎన్ఆర్ విజ్ఞాన్‌జ్యోతి కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అతివేగంగా కారు(%ఝుతీ%)ను నడుపుతూ లారీని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు అక్కడికక్కడే



మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన ఇద్దరిని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు. కారును అతివేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు.

## అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమం

**నడికూడ, నేటిధాత్రి :**
మండలంలోని నర్సక్కపల్లి గ్రామంలో అంబేద్కర్ కాలనీ అంగన్వాడి కేంద్రం 2 సెంటర్ పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్వచ్ఛ అంగన్వాడి పేరిట అంగన్వాడి కేంద్రాన్ని శుభ్రపరిచి సెంటర్ ఆవరణలో కిచెన్ గార్డెన్ కి సంబంధించి కొన్ని కూరగాయల చెట్లు నాటడం జరిగింది. పిల్లలకు స్నేహపూర్వక వాతావరణం కలిగించేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకై ఈ కార్యక్రమాలను చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కోడెపాక సుప్రియ, ఆయా జన్ను వనజ,ఆశ వర్కర్ కొడెపాక కోమల, తల్లులు,పిల్లలు పాల్గొని విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.




## ఏఐఎఫ్డీఎస్ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలి

**నర్సంపేట (టౌన్), నేటిధాత్రి :**
హైదరాబాద్ ఓంకార్ భవన్ లో ఆగస్టు 1,2 తేదీలలో నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలని ఏఐఎఫ్డీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ పిలుపునిచ్చారు. అందుకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నాయని అన్నారు. నేడు ప్రభుత్వ విద్యా రంగంలో అనేక సమస్యలతో కొట్టుమిట్టులాడుతున్నాయని,కనీస సౌకర్యాలు లేక విద్య అందని ద్రాక్షలా మారిందన్నారు. ప్రభుత్వాలు కార్పొరేట్



విద్య వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గూడ సాయిరాం, డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజ్ ,రాకేష్,వంశీ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేట్ బషీరాబాద్ పీఎస్‌లో మహిళపై చీటింగ్ కేసు నమోదు

**కుత్బుల్లాపూర్, నేటిధాత్రి :**
పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఓ వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని చీటింగ్ చేసిన సంఘటనలో మహిళపై కేసు నమోదైన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ రాంనారాయణ తెలిపిన వివరాల ప్రకారం..మేడ్చల్ దేవరాయంజల్ ప్రాంతంలో నిమ్మల కన్వెన్షన్ నిర్వాహకురాలు పూజ భర్త జలేంధర్ సహాయంతో గత కొన్ని రోజుల కిందట నరేశ్ అనే వ్యక్తి వద్ద రూ.20 లక్షలు తీసుకొని కన్వెన్షన్‌లో పూల డెకరేషన్ కోసం కాంట్రాక్ట్ ఇచ్చింది. అతడికి తెలువకుండానే మరో వ్యక్తి సాయిచరణ్‌కు పూల డెకరేషన్‌ను కాంట్రాక్ట్‌ను అగ్రిమెంట్ చేసుకొని నరేశ్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది. దీనికి తోడు ఇచ్చిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది లకు గురి చేస్తుండటంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కన్వెన్షన్‌హాల్ నిర్వాహకురాలు పూజపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రైతు సంక్షేమానికి పాల్పడ్డ ఘనత కేసీఆర్‌దే

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రైతును రాజు చేశారు. దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్‌దేనని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రెండు దఫాలుగా పంటల రుణమాఫీ చేశారు. రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతుకు, అతని కుటుంబానికి ఆర్థిక భరోసా నింపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు పెండింగ్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించి రైతులకు కరెంట్ కష్టాల నుంచి విముక్తి చేశారు. వీటన్నింటితో పాటు మరిన్ని రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి.. రైతులను రాజులుగా తయారు చేశారు కేసీఆర్. కానీ అదే కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతులు అరిగోస పడుతున్నారు. లక్ష రూపాయాల వరకు రుణమాఫీ అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి.. చివరకు లక్ష వరకు రుణాలున్న చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో రేవంత్ సర్కార్‌పై రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రేషన్ కార్డు లేదని చాలా మందికి రుణాలు మాఫీ చేయలేదని సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ హయాంలో సాగుకు స్వర్ణయుగం.. లక్ష కోట్లకు పైగా సంక్షేమం జరిగిందని తెలిపారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతన్నకు నేరుగా లక్షల కోట్ల రూపాయాల ఆర్థిక సాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.రైతుభంధు పథకం కింద 69 లక్షల మంది రైతులకు రూ. 72,972 కోట్లు అందించారు. 11 వేల మంది రైతు కుటుంబాలకు రైతుబీమా కింద రూ. 6,488 కోట్లు అందజేశారు. రెండు దఫాల్లో రూ. 29,144.61 కోట్ల రుణమాఫీ చేశారు. ఇతర రైతు సంక్షేమ పథకాల కింద రూ.11.401 కోట్లు ఖర్చు పెట్టారు. కేవలం ఈ పథకాల ద్వారానే రైతులకు అందిన ఆర్థిక సాయం రూ. 1,20,005 కోట్లు.. దేశ చరిత్రలో ఇది ఆల్ టైం రికార్డ్ అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం

**పెద్దపల్లి, నేటిధాత్రి :**
గత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వలేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని మండిపడ్డారు. రైతులు కాలర్ ఎగరేసుకున్న రోజు రావాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్దపల్లిలో పర్యటించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు తదితరులు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. భారతదేశంలో అత్యధికంగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రాష్ట్రాల్లో తెలుగు రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం సహకరిస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. దేశంలోనే మొదటిసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసింది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసించారు. రైతు రుణమాఫీ చేయడానికి నాయకత్వం వహించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. భారత దేశ చరిత్రలో మే 6 వ తేది 2022 లో ఇచ్చిన హామిని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో అనంతరం రెడ్డి పంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన రైతుల సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ఇది కలనా నిజమా అని రైతులు అనుకుంటున్నారని, గత ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని నాలుగు, ఐదు విడుతలలో చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీ ఒకసారి తరువాత లక్ష 50 వేలు, తరువాత 2 లక్షల రుణమాఫీ ఒకేసారి జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్‌కు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉన్న అన్ని ఖర్చులూ పొగ లక్షల్లో ఆదాయం వస్తుందని, ఆయిల్ ఫామ్ లో అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. 2 లక్షల 103 మెట్రిక్ టన్నుల ఆయిల్ మార్కెట్ జరుగుతుంటే బయటి దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని, రాష్ట్రంలో 2 లక్షల ఎకరాల పైన ఆయిల్ ఫాం పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, పెద్దపల్లి జిల్లాలో 45 వేల ఎకరాల్లో ఆయిల్ ఫాం పెట్టడానికి ఇక్కడ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరినీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త బస్సులకు పెద్ద ఎత్తున డిమాండ్స్ వస్తున్నాయని, చాలా చోట్ల కొత్త బస్సులు ఏర్పాటు చేనస్తున్నామని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోమూడు వేలకు పైగా నియామకాలకు ఆదేశాలు జారీ చేశామని, ఇప్పటికే వెయ్యికి పైగా బస్సులు కొనుగోలు చేశామని, మరో 1500 బస్సులు కొనుగోలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్థిక పరిపుష్టి శక్తి రైతన్న దగ్గరే ఉందని, రైతన్నలకు ఆర్థిక శక్తిగా ఎదగాలని, డిసెంబర్ 3 న గెలిచామని, 7 న మంత్రిగా ప్రమాణం చేశానని, 9న ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు అందించామని మంత్రి పొన్నం వివరించారు. ఇప్పటి వరకు 62 కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేశారని, 2100 కోట్లకు పైగా ఆర్టిసికి ప్రభుత్వం చెల్లించిందని, మహాలక్ష్మి పథకంతో ఆర్టిసి నష్టాలు లేకుండా నడుస్తుందని, పెద్దపల్లిలో ఆర్టిసి బస్సు డిపో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గోదావరి ఖని బస్సు స్టాండ్ రూపురేఖలు మారుస్తామని, ఆర్టిసి ఉద్యోగులకు పిఆర్సి ఇచ్చామని, 2013 నాటి పెండింగ్ బాండ్లు చెల్లించామన్నారు.

రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. చెప్పిందే చేస్తాము చేసేదే చెబుతామనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి విడతలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేశామని తెలిపారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు బీఆర్ఎస్ నాయకుల మాటలు ఉన్నాయని విమర్శించారు. రైతు ఆదాయం పెరగడానికి ఆయిల్ ఫామ్ సాగు తోడ్పడుతుందని అన్నారు. రూ.170 కోట్ల వ్యయంతో పెద్దరాత్ పల్లిలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 250 మందికి ప్రత్యేక్షంగా 500మందికి పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి టేలండ్ ప్రాంత రైతులకు నీరు అందిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలోని అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డి.వి.అర్ శర్మ ,జనరల్ సెక్రెటరీ ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి అర్చక ఉద్యోగుల సమస్యలు విన్నవించారు.

ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారు కాబట్టి అర్చకుల బదిలీలు చేయకూడదని ముఖ్యమంత్రి సెక్రటరీ సీనియర్ ఐఏఎస్ శేషాద్రికి ఆదేశాలు ఇచ్చారు. దేవాదాయ శాఖలో 5 సంవత్సరాలకు పైగా పని చేస్తున్న అర్చక ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, ఒకే శాఖ ఒకే వేతన విధానంలో భాగంగా అర్చక ఉద్యోగులకు ఈఏఎఫ్ ద్వారా వేతనాలు అందించడం, అర్చకులకు, సిబ్బందికి పదవీ విరమణ సమయంలో ప్రస్తుతం రూ. 2 లక్షలు మాత్రమే దేవాదాయ శాఖ చెల్లిస్తుంది. కనీస పెన్షన్ అమలు చేయాలని, దేవాదాయ శాఖ సంబంధించిన భూముల రక్షణకు రాష్ట్ర స్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

దేవాలయ సిబ్బందికి ఈవోల ప్రమోషన్స్ త్వరితగతిన చేపట్టాలని కోరారు. అర్చక ఉద్యోగులకు కూడా ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి హెల్త్ కార్డులు అందచేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అర్చక ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన సందర్భంగా డీవీఆర్ శర్మ, ఆనంద్ శర్మలు సీఎం రేవంత్ రెడ్డికి దైవ ప్రసాదాన్ని, శేషవస్త్రాలు అందచేసి ఆశీర్వదించి, ధన్యవాదాలు తెలిపారు.

# ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో ఇంజినీరింగ్ తొలి విడత సీట్ల కేటాయింపు జరిగింది. వెబ్‌సైట్‌లో విద్యార్థు లకు అలాట్‌మెంట్ ఆర్డర్లు అందుబాటులో ఉన్నాయి. 96 వేల మందికి పైగా విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. కన్వీనర్ కోటాలో 72,741 ఇంజినీరింగ్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. క్యాండిడేట్ లాగిన్ ద్వారా సీటు అలాట్‌మెంట్ ఆర్డర్ కాపీని పొందొచ్చు. లాగిన్ ఐడీ, ఎప్‌సెట్ హాల్ టికెట్ నంబర్, పాస్‌వర్డ్, డేట్ ఆఫ్ బర్త్ ద్వారా ఏ కాలేజీలో సీటు వచ్చిందో తెలుసుకోవచ్చు. సీటు అలాట్‌మెంట్ కోసం ఈ వెబ్‌సైట్ https://tgeapcet.nic.in/cand_signin.aspx లాగిన్ కావొచ్చు.

నిరుడు ఎప్‌సెట్‌లో కన్వీనర్ కోటాలో 83,766 సీట్లు భర్తీచేశారు. ఈ ఏడాది వీటి సంఖ్య 72,741కి పడిపోయింది. కన్వీనర్, మేనేజ్‌మెంట్ నిరుడు 1.10 లక్షల సీట్లు ఉంటే, ఈ ఏడాది 1.01 లక్షల సీట్లకే పరిమితమయ్యాయి. ఇవి ఇప్పట్లో అందుబాటులోకి వస్తాయా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

11 వేల సీట్ల విషయం పెండింగ్‌లో ఉండగానే తాజాగా సర్కారు కొత్తగా ఐదు కాలేజీల్లోని కొత్త కోర్సుల్లో 3,365 సీట్లకు అనుమతినిచ్చింది. సీవీఆర్ కాలేజీలో ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (వీఎల్ఎస్ఐ డిజైన్ అండ్ టెక్నాలజీ), ఐటీ కోర్సులు, స్ఫూర్తి ఇంజినీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజినీరింగ్, తీగల కృష్ణారెడ్డి కాలేజీలో సీఎస్ఈ(ఏఐఎంఎల్), సీఎస్ఈ డాటా సైన్స్ కోర్సులకు అనుమతినిచ్చింది. వీటితో సీట్ల సంఖ్య 1,01,661కి చేరగా, ఇందులో కన్వీనర్ కోటా 72,741 ఉన్నాయి. సీట్ల తగ్గింపు విషయమై అధికారులను ఆరా తీయగా సీట్ల కన్వర్షన్ కోసం సర్కారు అనుమతి కోరినట్టు తెలిపారు.

# వాయుగుండంగా మారిన అల్పపీడనం

**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఒడిశా, ఉత్తరాంధ్ర తీరాన్ని ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శుక్రవారం వాయుగుండంగా మారిందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఒడిశా పూరీకి ఆగ్నేయంగా 70 కిలోమీటర్ల, ఏపీలోని కళింగపట్నం తూర్పు-ఈశాన్యంగా 240 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. శనివారం తెల్లవారు జామున వాయువ్యదిశగా పయణించి.. పూరీ సమయంలో ఒడిశా తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తర్వాత ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ-వాయువ్య దిశగా కదిలి 24గంటల్లో క్రమంగా బలహీనపడుతుందని తెలిపింది. ఈ క్రమంలో రాగల రెండురోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.



ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, నిజామాబాద్, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్%%% ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# ప్రకటనల పేరుతో ప్రజాధనం వృధా

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రేవంత్ ప్రభుత్వం ప్రకటనల పేరుతో ప్రజా ధనాన్ని ఎందుకు వృథా చేస్తోందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ ప్రశ్నించారు. ఒకే సారి 2లక్షలు రుణ మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందా అని నిలదీశారు. దేవుడి మీద ఒట్టేసి కూడా మాట తప్పుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... రుణమాఫీ చేసి ఎందుకు ఆర్భాటాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఎవరి జాగీరని గతంలో తమను ప్రశ్నించిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎవరి జాగీరని ఖర్చు పెడుతున్నారని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా రేవంతరెడ్డిని నిద్రపోనివ్వమని అన్నారు. బౌరంపేటలో 600మంది రైతులున్న ఓ సొసైటీలో కేవలం 11మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని.. దీనికే సంబరాలు చేసుకోవాలా? అని నిలదీశారు. లక్షలోపు ఇంత మందికి ఎగ్గొడితే మరి రెండు లక్షల్లో ఎంతమందికి ఎగ్గొడతారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి ఉండి ఇంకా కేసీఆర్‌పై ఏడుస్తున్నారని.. అలా చేయొద్దని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ హితవు పలికారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి (ఐనీలజీ ఒజీలీపతి) ప్రశ్నించారు. రైతులను అడిగి రైతు భరోసా ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శలు చేశారు. ఎమ్మెల్యే కోవా లక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... ఐదు ఎకరాలకు మాత్రమే ఇవ్వాలని కాంగ్రెస్ నేతలతో మాట్లడిస్తున్నారని చెప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీ ఒకేసారి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కోవాలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదా




**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలంగాణలో గ్రూప్-2, 3 పరీక్షల వాయిదాకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఎంపీ మల్లు రవి తెలిపారు. పరీక్షల నిర్వహణపై ప్రభుత్వం త్వరలో తేదీలు ప్రకటిస్తుందని చెప్పారు. డిసెంబరులో గ్రూప్-2 నిర్వహణకు ప్రభుత్వం అంగీకరించిందని చర్చల్లో పాల్గొన్న అభ్యర్థులు వెల్లడించారు. గ్రూప్-2 పోస్టుల పెంపుపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు.

గ్రూప్ -2 పరీక్షల అంశంపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో అభ్యర్థులతో చర్చించారు. డీఎస్సీ, గ్రూప్ 2 పరీక్షల మధ్య వారం రోజుల మాత్రమే వ్యవధి ఉండటంతో వాయిదా వేయాలని అభ్యర్థులు కోరారు. ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గ్రూప్-2 అభ్యర్థులు తదితరులు చర్చల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో మొత్తం 783 గ్రూప్- 2 పోస్టుల భర్తీకి ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాలని మార్చి నెలలో కమిషన్ (҂ఉఖాఅ) నిర్ణయించిన విషయం తెలిసిందే. గ్రూప్ -2 ఉద్యోగాలకు 5.51లక్షల మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

# రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చింది

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నదని విమర్శించారు. ఒకేసారి రుణమాఫీ చేస్తామన్నా హామీ ఏమైందని ప్రశ్నించారు. రైతుల రుణమాఫీ కోసం రూ.6 వేల కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. రైతులకు కాంగ్రెస్ చేసింది గోరంత.. కొండంతలుగా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు వివేకానంద, కోవాలక్ష్మితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ హయాంలో మొదటి విడుతలో 35 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్లు చెల్లించామన్నారు. ఆంక్షల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీని కొందరికే పరిమితం చేసిందని విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. రైతుభరోసా కింద రైతులకు వెంటనే పెట్టుబడిసాయం అందించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ నేతల సంబురాల్లో సిద్దిపేట కలెక్టర్ పాల్గొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. వ్యవసాయాన్ని పండుగ చేసింది కేసీఆర్ మాత్రమేనని వెల్లడించారు. రైతుబంధు కింద కేసీఆర్ రూ.70 వేల కోట్లు ఇచ్చారని గుర్తుచేశారు. 3 కోట్ల టన్నుల ధాన్యాన్ని కేసీఆర్ హయాంలో రైతులు పండించారని తెలిపారు. రైతులకు కేసీఆర్ ఆనందాన్నిస్తే.. కాంగ్రెస్ ఆందోళన మిగిల్చిందని విమర్శించారు. కేసీఆర్ కట్టించిన రైతు వేదికల్లో కాంగ్రెస్ సంబురాలు చేసిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులకు బూతులు తప్ప రైతులపై శ్రద్ధలేదని విమర్శించారు.

సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వివేకానంద విమర్శించారు. ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. కేసీఆర్ ఏం చేశారో రైతులకు తెలుసని వెల్లడించారు. కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. రైతు భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే కోవాలక్ష్మి ప్రశ్నించారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుంచి అభివృద్ధికి ఒక్క పైసా రాలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎంలా వ్యవహరించాలి తప్ప.. పీసీసీ అధ్యక్షుడిగా కాదన్నారు. కేసీఆర్ హయాంలో అందరు ఎమ్మెల్యేలను ఒకేలా చూశారని గుర్తుచేశారు.

# 8కోట్ల ఉద్యోగాల సృష్టి..మరో ట్రాష్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :**
ఎనిమిది కోట్ల ఉద్యోగాలు సృష్టించామన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం తీవ్రంగా విమర్శించారు. ప్రధాని మోడీ 'ఒకదాని తరువాత ఒకటిగా అబద్ధం చెప్పడం' ద్వారా యువత 'పుండుపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే ఆరోపించారు. గడచిన మూడు నాలుగు సంవత్సరాల్లో ఎనిమిది కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించడం నిరుద్యోగితపై తప్పుడు కథనాలు వ్యాప్తి చేసేవారి నోళ్ల 'మూతపడ్డాయి' అని ప్రధాని మోడీ క్రితం వారం ఉద్ఘాటించిన నేపథ్యంలో ఖర్గే ఈ విమర్శ చేశారు. ఉపాధి కల్పనపై ఆర్‌బిఐ ఇటీవల విడుదల చేసిన నివేదికను ప్రధాని ఉటంకిస్తూ, ఎన్‌డిఎ ప్రభుత్వం సుస్థిరత, వృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని నొక్కిచెప్పారు.

చిన్న, పెద్ద స్థాయి మదుపరులు ఎన్‌డిఎ మూడవ హయాంను ఎంతో ఉత్సాహంతో స్వాగతించారని ఆయన తెలిపారు. 'నరేంద్ర మోడీజీ! ఉద్యోగాలపై ఒకదాని తరువాత ఒకటిగా అబద్దాలు చెబుతూ మీరు యువత పుండ్లపై కారం చల్లుతున్నారు' అని ఖర్గే 'ఎక్స్' పోస్ట్‌లో విమర్శించారు. 'అందుకే ఆర్‌బిఐ ప్రశ్నార్థక డేటాపై మిమ్మల్ని ప్రశ్నించాలని మేము అనుకుంటున్నాం/ మీరు పది సంవత్సరాల్లో 20 కోట్ల ఉద్యోగాలు వాగ్దానం చేసి 12 కోట్లకు పైగా ఉద్యోగాలను ఎందుకు పరిహరించారు?' అని ఖర్గే తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఆర్‌బిఐ నివేదికకు ఆధారమైన ప్రభుత్వ పిఎల్ఎఫ్ఎస్ డేటా ప్రకారం పని చేసే మహిళల్లో 37 శాతం మందికి వేతనాల చెల్లింపులు జరగలేదన్నది నిజం కాదా అని ఖర్గే అడిగారు.

# ఇరు తెలుగు రాష్ట్రాల అధికారుల నిర్లక్ష్యం

- నిధుల కేటాయింపులో ముందుకు రాని ప్రభుత్వాలు
- పెద్దవాగు కట్ట తెగడంతో భారీగా నష్టం

**ఖమ్మం, నేటిధాత్రి :**
ఖమ్మం జిల్లాలో పెద్దవాగు ప్రాజెక్టు భద్రత, నిర్వహణ విషయంలో గోదావరి బోర్డు చాలా రోజులుగా అప్రమత్తం చేస్తూన్నా నాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు పెద్ద విపత్తే జరిగింది. వాగు కట్ట తెగి పోవడంతో నీరు కిందికి పోవడంతో పాటు భారీ నష్టం వాటిల్లింది. పూర్తిస్థాయి మరమ్మతులు, ఆధునికీకరణకు నిధులు కేటాయించాలంటూ పలుమార్లు లేఖలు రాసినా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి జగన్ ప్రభుత్వం పూర్తిగా పెడచెవిన పెట్టింది. నేడు 14 గ్రామాల ప్రజల జలదిగ్బంధానికి కారణమైంది. పూర్తిస్థాయిలో ఆధునికీకరణకు రూ.100 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ, ఏపీలు 15:85 నిష్పత్తిలో నిధులు కేటాయించాలని గోదావరి బోర్డు సమావేశాల్లో పలుమార్లు చర్చకు వచ్చింది. 2021 ఫిబ్రవరిలో రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అయినా ముందడుగు పడలేదు. సంబంధిత దస్త్రాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆమోదించినా, ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటి వైకాపా సర్కారు పెడచెవిన పెట్టింది. గతేడాది తెలంగాణ ప్రభుత్వం రూ.2కోట్లతో కొత్త క్రస్ట్‌గేట్లను అమర్చింది. వాటికి ఏటా గ్రీజు పెట్టకపోవటం, గేట్లు సరిగ్గా ఉన్నాయా లేదో ముందస్తుగా పరిశీలించకపోవడంతో ఈ దుస్థితి దాపురించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి ఒకటిన జరిగిన బోర్డు సమావేశంలోనూ రెండు రాష్ట్రాలు ఉమ్మడి సమావేశం నిర్వహించి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించాయి. అంతలోనే వరదలకు ఆనకట్టకు గండిపడింది. తెలంగాణ, ఏపీల నుంచి గోదావరి బోర్డు పరిధిలోకి వచ్చిన ఉమ్మడి ప్రాజెక్టుల్లో ఇదొకటి. పశ్చిమగోదావరి జిల్లాలో పుట్టే పెద్దవాగు... భద్రాద్రి జిల్లాలోకి ప్రవేశించి... తిరిగి ఏపీలోకి వెళుతుంది. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లిలో ఈ వాగుపై 1977-78లో నాటి సీఎం జలగం వెంగళరావు హయాంలో రూ.1.50 కోట్లతో మూడు క్రస్టు గేట్లు, రెండు తూములతో ప్రాజెక్టును నిర్మించారు. నీటి నిల్వ సామర్థ్యం 0.50 టీఎంసీలు. తెలంగాణలోని భద్రాద్రి జిల్లా పరిధిలో 2,700 ఎకరాల ఆయకట్టుకు, ఏపీలోని వేలేరుపాడు మండలానికి కుడి కాలువ, కుక్కునూరు మండలానికి ఎడమ కాలువ కింద నీళ్లు పారుతాయి. రెండు కాలువల కింద 13,300 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టు మూడు గేట్లలో ఒకటి పని చేయక పోవడంతో 1989లో కట్టకు భారీగండి పడింది. అప్పట్లో ఏపీలోని కమ్మరిగూడెం కొట్టుకుపోయింది. అల్లూరినగర్, ఒంటిబండ, వసంతవాడ గ్రామాలు దెబ్బతిన్నాయి. అప్పట్లో గండిపడిన చోటే క్రస్ట్ గేట్ల భాగం పక్కనే రమణక్కపేట వైపు మరోసారి గురువారం గండిపడింది. 1998లో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో రూ.15 కోట్లతో మరమ్మతు చేశారు.

# కేసీఆర్ హయాంలో ఆర్థిక విధ్వంసం

**కరీంనగర్, నేటిధాత్రి :**
కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లలో కేంద్రం నుంచి సరైన నిధులు తేలేకపోయారని ఎద్దేవా చేశారు. జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ పదేళ్ల పాలనపై ధ్వజమెత్తారు. టీఆర్ఎస్‌ను జాతీయ పార్టీ అని చెప్పి బీఆర్ఎస్‌గా పేరు మార్చి పక్క రాష్ట్రాలతో గొడవలు పెట్టుకున్నారన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేశారని, ఏడు లక్షల కోట్ల అప్పుల్లో రాష్ట్రాన్ని ముంచారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలను కేసీఆర్ పాల్పడ్డారని దుయ్యబట్టారు. ఫోన్ ట్యాపింగ్ తో పాటు ఇరిగేషన్, విద్యుత్ సంస్థల్లో కేసీఆర్ అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ త్వరలోనే పేకమేడ లాగా కూలిపోతుందన్నారు. రైతుబంధు నిధులను రుణమాఫీ కోసం వాడామని బీఆర్ఎస్ నేతలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. రైతు భరోసా రైతులకు ఇచ్చి తీరుతామని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రుణమాఫీకి పదేళ్ల సమయం తీసుకోలేదని.. అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని తెలిపారు. వాస్తవాలను బిఆర్ఎస్ నేతలు ఇంకా ఒప్పుకోవడం లేదని, కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకుల మాదిరి గొప్పలకు వెళ్లడం లేదని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. తాము గులాబీ పార్టీ లాగా గొప్పలకు వెళ్లడం లేదని స్పష్టం చేశారు. ధనిక తెలంగాణను గత సర్కార్ అప్పుల పాలు చేసిందని మండిపడ్డారు. రూ. 7 లక్షల కోట్ల అప్పు చేసి పోయారని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాప్, ఇరిగేషన్, కరెంట్‌తో అరాచకాలు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతు రుణమాఫీ మార్గదర్శకాలపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు నమ్మొద్దని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులను ఆందోళనకు గురిచేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ నిర్ధారణకు మాత్రమే రేషన్ కార్డు ప్రమాణికమని తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు పేరుతో ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని అన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య శ్రీ, రేషన్ కార్డులు వేర్వేరుగా ఇస్తామని తెలిపారు. ఒకదానితో ఒకటి లింక్ పెట్టబోమని అన్నారు. కొత్త రేషన్ కార్డులకు మార్గదర్శకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏం చేయాలో అర్థం కావడం లేదని అన్నారు. తాము రూ.31 వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని ప్రకటించారు.కేసీఆర్ చేసింది పదేళ్లలో 25 వేల కోట్ల రుణమాఫీ మాత్రమేనని అన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సీఎం శాంతి కుమారి శుక్రవారం సచివాలయంలో వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది ఉండేలా చూడాలని.. భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్టికి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారన్నారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. 31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన పది పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భూముల గుర్తింపు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తీసుకోవలసిన చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి దార్శనికత మేరకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పాఠశాలల్లో విశాలమైన తరగతి గదులు, ఆట స్థలాలు, తల్లిదండ్రులు తమ పిల్లలను కలవడానికి ప్రత్యేక గది మొదలైనవి ఉండాలని, ఈ భవనాలన్నింటికీ ఏకరీతి డిజైన్‌ను వారంలోగా సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ సలహాదారుతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఈ ప్రాజెక్టికి నోడల్ ఆఫీసర్‌గా, ఇతర సంక్షేమ శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. 49 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని, అందులో ఎనిమిది పాఠశాలలు ఈ ఏడాది గ్రౌండింగ్‌కు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.

31 రెసిడెన్షియల్ వెల్ఫేర్ పాఠశాలలకు ఇప్పటికే జిల్లా కలెక్టర్లు భూమిని గుర్తించగా, మిగిలిన 10 పాఠశాలలకు సంబంధించి భూమి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాస్ రాజు, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి శ్రీధర్, టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ కార్యదర్శి అలుగు వర్షిణి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బిల్కిస్ బానో కేసులో దోషులకు షాక్

## బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, నేటిధాత్రి :** బిల్కిస్ బానో కేసులో ఇద్దరు దోషుల పిటిషన్‌ను సుప్రీం కొట్టివేసింది. రెమిషన్ వచ్చేవరకు తమకు బెయిల్ మంజూరుచేయాల్సిందిగా దోషులు సుప్రీంను ఆశ్రయించారు. కాగా అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం ఈ పిటిషన్‌ను నిరాకరించింది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం దీనిని పూర్తిగా తప్పుడు పిటిషన్‌గా పేర్కొంది. కోర్టులోని ఒక బెంచ్ జారీ చేసిన ఆర్డర్‌పై మరొక బెంచ్ ఎలా అప్పీల్ చేస్తారని ప్రశ్నించింది. కాగా దోషులు రాధేశ్యామ్ భగవాన్‌దాస్ షా, రాజుభాయ్ బాబూలాల్ సోనీ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరగా దానికి బెంచ్ అనుమతించింది. షా మధ్యంతర బెయిల్ కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో పెద్దఎత్తున చోటుచేసుకున్న మతపరమైన అల్లర్లలో బిల్కిస్ బానో కుటుంబానికి చెందిన ఏడుగురు సభ్యులు హత్యకు గురయ్యారు. 5 నెలల గర్భిణిగా ఉన్న బానోపై దుండగులు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కేసులో 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. 14 ఏళ్లుగా శిక్ష అనుభవిస్తున్నవారికి 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది. దీంతో 2022 ఆగస్టు 15న వారంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బానో సుప్రీం తలుపుతట్టారు. గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ.. వారి విడుదల చెల్లదని జనవరి 8న సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. రెండు వారాల్లోగా జైలు అధికారుల వద్ద లొంగిపోవాలని ఆదేశించింది.

# తమ హక్కుల సాధనకై మరిపెడ లో ఎమ్మార్వో కు వినతి పత్రం ఇస్తున్న ముదిరాజ్ నాయకులు

- ♦మహాసభ జిల్లా మరియు మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో
- ♦సిపిఎం నాయకులు దుండి వీరన్న యువసేన జిల్లా కార్యదర్శి సురబోయిన ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో
- ♦ముదిరాజ్ లను వెంటనే బిసిడి నుండి బీసీఏ లోకి మార్చాలి
- ♦ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- ♦ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలి



**మరిపెడ, నేటిధాత్రి:**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ముదిరాజ్ కుల బంధువులు అంతా కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు మరిపెడ వరంగల్ రూట్ లో ఉన్నటువంటి పెట్రోల్ బంక్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో స్లోగన్లతో కదిలి వచ్చి ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందించారు అనంతరం జిల్లా అధ్యక్షుడు చిల్ల సహదేవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ తూచా తప్పకుండా అమలు చేయాలి అని కోరారు ముదిరాజులను బిసి-డి నుండి ఏలోకి మార్చాలి అని డిమాండ్ చేశారు ముదిరాజులకి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు అలాగే జనాభా తమాషా పద్ధతి ప్రకారం రాష్ట్రంలోనే 13 శాతం ఎక్కువ జనాభా కలిగిన ముదిరాజులు పదవుల విషయానికి వచ్చేసరికి ఎక్కడో చివరి వరుసలో ఉంటున్నారు ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలి అని కోరారు నామినేటెడ్ పోస్టులలో కూడా ముదిరాజ్ జనాభా ఎక్కువ సంఖ్య ఉంది కాబట్టి చాలా వరకు కార్పొరేషన్ చైర్మన్ లని ముదిరాజ్ లకి ఇవ్వాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఎలాగైతే ముదిరాజులను అక్కున చేర్చు కొని వాహనాలు స్కూటీల లాంటివి ఇచ్చిందో అదే విధంగా కాంగ్రెస్ గవర్నమెంట్ కూడా ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ డిమాండ్ చేశారు ఇంతవరకు చేప పిల్లల పంపిణీ కూడా అమలు చేయలేదు ప్రభుత్వం వెంటనే చేప పిల్లలకు సంబంధించిన అంశాన్ని ముందుకు తీసుకొచ్చి చేప పిల్లల్ని గ్రామ గ్రామాన పంచే విధంగా లేదా సొసైటీ లకి నేరుగా పైసలు వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్ మరిపెడ మండలం అధ్యక్షుడు బయ్య ఉపేందర్ సిపిఎం పార్టీ మండల నాయకులు దుండి వీరన్న ముదిరాజ్ యువసేన జిల్లా కార్యదర్శి సురబోయిన ప్రవీణ్ కుమార్ మండల నాయకులు కొండా ఉపేందర్, బొల్ల ముత్తయ్య, కార్తీక్, వెంకట్రాయి, కొండా చంద్రు, కొండా ఎల్లయ్య, శేఖర్, మామిడి అంజి, శ్రీను, బోళ్ల కర్ణకర్ పున్నయ్య,వివిధ గ్రామాల సొసైటీ కుల సర్పంచులు మెంబర్లు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు



**లక్షటిపేట (మంచిర్యాల), నేటిధాత్రి:**
గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలం లోని బోయవాడ, మహాలక్ష్మి వాడ, గోదావరిరోడ్, వార్డుల నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఊరేగింపు నిర్వ హించారు. డీజే పాటు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు గోదావరి వద్ద ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు.

# కలకలం రేపుతున్న చాందిపుర వైరస్



**గుజరాత్, నేటిధాత్రి:**
గుజరాత్‌లో చాందిపుర వైరస్ కలకలం రేపుతున్నది. ఆ వైరస్ బారినపడి ఇప్పటికే సబర్‌కాంతా జిల్లాలో ఒక చిన్నారి మరణించాడు. తాజాగా వడోదర జిల్లాలో మరో మరణం సంభవించింది. దాంతో వడోదర జిల్లాలో తొలి మరణం, గుజరాత్‌లో రెండో మరణం సంభవించినట్లయ్యింది. ఇటీవల అస్వస్థతకు గురైన ఆరేళ్ల బాలుడిని ఎస్ఎస్‌జీ ఆస్పత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించి కేవలం 10 గంటల వ్యవధిలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత ఆ బాలుడి వైద్య పరీక్షల రిపోర్టులో చాందిపుర వైరస్ సోకినట్లు తేలింది. గత కొన్ని రోజులుగా గుజరాత్‌లో చాందిపుర వైరస్ కేసులు నమోదవుతున్నాయి. హిమ్మత్‌నగర్ జిల్లా కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో పలువురు చిన్నారులకు చికిత్స జరుగుతోంది. చాందిపురా వైరస్ కేసుల్లో జ్వరం లక్షణాలు కనిపిస్తాయి. ఆ వైరస్ సోకిన వారికి ఫ్లూ లాంటి లక్షణాలు కూడా ఉంటాయి. తీవ్ర స్థాయి ఎన్‌సెఫలైటిస్ కూడా వస్తుంది. దోమలు, పురుగుల ద్వారా ఆ వైరస్ వ్యాప్తి చెందుతుంది.

# నిత్యావసర సరుకులు పంపిణి చేసిన గామా చారిటబుల్ ట్రస్ట్



**కాటారం, నేటిధాత్రి:**
కాటారం మండలం కొత్తపల్లి గ్రామం లో గామ చారిటబుల్ ట్రస్ట్ కాటారం మండల కో ఆర్డినేటర్ పంగ యశోద ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు ట్రస్ట్ లో సభ్యత్వం తీసుకున్నవారికీ మాజీ సర్పంచ్ అజ్మీరా రఘురామ్ చేతులమీదుగా అందచేయడం జరిగింది అనంతరం మండల కో ఆర్డినేటర్ మాట్లాడుతూ గామ చారిటబుల్ ట్రస్ట్ సి ఈ ఓ కె దుర్గాప్రసాద్ పేదలకు సహాయం సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ట్రస్ట్ ను స్థాపించారు గామా ట్రస్ట్ ద్వారా అనేక మంది పేద ప్రజలకు ఒక్కసారి ఆహారభృతి లో భాగంగా 500 రూపాయలు రుసుము చెల్లించి కె వై సి చేసుకున్నవారికి 9నెలలు పాటు నిత్యావసర సరుకులు పంపిణి చేస్తారు జీవనభృతి లో భాగంగా 2000రూపాయలు రుసుము చెల్లించి కె వై సి చేసుకున్న వారికీ ప్రతి నెల ట్రస్ట్ ద్వారా వారికీ 9నెలలు 1000 రూపాయలు నిత్యావసర సరుకులు పంపిణి చేస్తారు ఉద్యోగ భద్రత లో భాగంగా యువతీ యువకులకు ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ లో పని చేసుకోవచ్చు అని తెలిపారు గామా చారిటబుల్ ట్రస్ట్ సి ఈ ఓ కె దుర్గ ప్రసాద్ కు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో చిట్యాల సమ్మయ్య చిట్యాల శశిందర్ బొల్లి సమ్మయ్య ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

# సైబర్ నేరగాళ్లను నమ్మవద్దు సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం



**వనపర్తి నేటిధాత్రి:**
వనపర్తి జిల్లా మదనాపురం ప్రభుత్వ పాఠశాలలో జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ డిఎస్పి రత్నం విద్యార్థులకు సైబర్ నేరగాళ్ల మోసం గురించి విద్యార్థులకు వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులు మీకు లాటరీ తగిలిందని ఆధార్ క్రెడిట్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ వివరాలు చెప్పవద్దని అన్నారు. బ్యాంకు అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ చేస్తున్నామని వివరాలు అడుగుతే చెప్పవద్దని కోరారు ప్రజల అకౌంట్ కు ట్రేడింగ్ లో ఉన్న టాఫిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు స్వాహ్ చేస్తున్నట్లు తెలిసిందని అన్నారు సైబర్ నేరగాళ్లు బ్యాంకు అకౌంట్ వివరాలు ఆధార్ క్రెడిట్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని బెదిరించి అడుగుతే వెంటనే 1930కు ఫోన్ చేయాలని ఆయన ప్రజల కు విజ్ఞప్తి చేశారు ఈ అవగాహన కార్యక్రమంలో మదనాపురం ప్రభుత్వ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మద్దిలేటి ఉపాధ్యాయులు మదనాపురం పోలీసులు పాల్గొన్నారు

# రైతు బిడ్డకు దక్కిన అరుదైన గౌరవం

♦చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా కామెడీ జీవన్ రెడ్డి



**చేర్యాల నేటిధాత్రి:**
మద్దూరు మండలం సలక్పూర్ గ్రామానికి చెందిన కామెడీ జీవన్ రెడ్డి గారు నేడు చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. వారి నిస్వార్థ రాజకీయ ప్రజా జీవితానికి దక్కిన అరుదైన అవకాశంగా భావించాలి. కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి, వెన్నుదన్నుగా నిలుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా జీవితం సాగిస్తున్న వ్యక్తి తాను. మండల పరిధిలో పలు సహకారాలు అందిస్తూ, ఓర్పుతో నేర్పరిగా ప్రజలతో మమేకమై, సాగుతాడు. అలాంటి వ్యక్తి స్వతహాగా వ్యవసాయంపై మక్కువతో నేటికీ వ్యవసాయాన్ని ఇష్టంగా చేస్తాడు. కావున స్వయం కృషితో ముందుకు వెళ్తూ, నేటి ప్రజాపాలన ప్రభుత్వంలో తనదైన పాత్ర వహిస్తూ, పార్టీకి ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజాసంక్షేమాన్ని, రైతు సంక్షేమాన్ని, నిర్మించేందుకు ముందుకు సాగుతున్న వ్యక్తి, కావున వారికి హార్దిక శుభాకాంక్షలు.

# బైక్ ల పైకి దూసుకెళ్లిన టిప్పర్ లారీ



**నిజాంపేట, నేటిదాత్రి:**
నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం టిప్పర్ లారి బీభత్సం సృష్టించింది. రామాయంపేట నుంచి నిజాంపేట వెళ్తున్న టిప్పర్ లారీ డ్రైవర్ అజాగ్రత్తతో నడపడం వల్ల అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకెళ్లి ఆగి ఉన్న రెండు బైకులను ఢీకొట్టింది. ఆ సమయంలో బైకులపై ఎవ్వరు లేకపోవడంతో ప్రాణప్రాయం తప్పుతుందని మండల వానులు అన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని టిప్పర్ లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వాళ్లకి జరిమానా



**తంగళ్ళపల్లి, నేటిదాత్రి:**
తంగళ్ళపల్లి మండలంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా విధించడం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన 18మందిని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మందిని ఈరోజు సిరిసిల్ల జిల్లా సెకండ్ క్లాస్ మిస్టేక్ కోర్టు ముందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ శ్రీమతి ఉదయశ్రీ వారందరికీ జరిమానా విధించడం జరిగింది మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురికి 2000 చొప్పున 9 మందికి 1500 చొప్పున 11 మందికి 1000 రూపాయల చొప్పున జరిమానా విధించడం జరిగింది మండలంలో ఎక్కడైనా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి మత్తులో గొడవలు పాలు కాకుండా ఉండాలని ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా తగిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు

# సింగరేణిలో తరచు జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

▶▶బొగ్గు పరిశ్రమల ఇన్చార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి



**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి:**
సింగరేణి పరిశ్రమలో తరచూ జరుగుతున్న ప్రమాదాల పైన విచారణ చేపట్టి, బాధ్యులైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సేఫ్టీ ఆన్ కౌన్సిల్ మెంబర్ కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ ను హైదరాబాదులో కొత్త కాపు లక్ష్మారెడ్డి నేతృత్వంలో ఎస్సీఎంకేఎస్, బిఎంఎస్ నాయకులు కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల ప్రమాదాల నివారణ నిర్మూలనకు సేఫ్టీ అన్యువల్ ట్రైపార్టైడ్, సేఫ్టీ బైపార్టైడ్ సమావేశాలలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలు కొనసాగించాలని పేర్కొన్నారు. నియమ నిబంధనలు ఉన్నప్పటికీ సింగరేణి అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంతో నిబద్ధతలేని విధులు నిర్వహించి అనేక మంది కార్మికుల ప్రాణాలు బలిగొంటున్నారని ఆరోపించారు. సింగరేణి అధికార యంత్రాంగం, భూగర్భ గనులలో ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్లులలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పని స్థలాలను ముందుగా పర్యవేక్షించిన అనంతరం సురక్షితంగా విధులు నిర్వహించుటకు సరైన వెంటిలేషన్ సురక్షితమైన పని స్థలాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మైనింగ్ స్టాప్ సోదరులకు ఏరియా ఫిక్స్ వేషన్ నిర్ణయించాలని లేని పక్షంలో పర్యవేక్షణ లోపం జరుగి అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అభిప్రాయాన్ని వెల్లడించారు. రక్షణ విభాగం పూర్తిస్థాయి వైఫల్యంతో ఓసీపీ 2 లో జరిగిన ప్రమాదంలో వెంకటేశ్వర్లు పిట్టర్, జి. విద్య సాగర్ జనరల్ మజ్దూర్ కార్మికులు గని ప్రమాదంలో రక్షణ విభాగం వైఫల్యంతో చనిపోయినారని విచారణ జరిపించి బాధ్యులైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల నివారణ, నిర్మూలనకు జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలు కొనసాగించాలని సూచించారు.జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులకు సింగరేణి రక్షణ కమిటీలలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు . 5వ,10వ ఆన్యువల్ సేఫ్టీ ట్రైపార్టైడ్ నిబంధనలను సింగరేణిలో తక్షణమే అమలుపరచుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు పరిచయం చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాట జాప్యం లేకుండా కార్మికులకు పంపిణీ చేయాలన్నారు. సుదీర్ఘమైన చర్చల ద్వారా సింగరేణి సంబంధిత అంశాల పైన చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగపాణి, ఉప ప్రధాన కార్యదర్శి పొన్నమనేని వేణుగోపాలరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**పటాన్ చేరు , నేటిధాత్రి:**
అశోక్ నగర్ 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫ్రీడర్ మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 12:00 నుంచి మధ్యానం 13:30 గంటల వరకు విద్యుత్ ఉండని ప్రాంతాలు సాయి నగర్ కాలనీ , లక్మి సాయి మెడోస్, ఆసియన్ కాలనీ,%ూం% కాలనీ, శివాజ్యోతి కాలనీ ,జయలక్ష్మి నగర్ ఫేస్ 3 అండ్ 4 ,మల్లికార్జున నగర్ , టిఎస్ ఆర్టిసి డిపో, సాయి నగర్ కాలనీ ,మల్లికార్జున్ నగర్ , కాకతీయ నగర్ ,సాయి కృప కాలనీ ,సాయి భగవాన్ కాలనీ ,అశోక్ నగర్ ,జ్యోతి నగర్ ,వినాయక నగర్ ,కనుకుంట , ముంబై హైవే కమర్షియల్ తదితర ప్రాంతాలలో కరెంటు ఉండదని దీనిని ప్రజలు గ్రహించి సహకరించాలని ఏఈ బీరంగూడ ఓ పక్కన ద్వారా తెలిపారు

# 37వ ఎన్ సి సి, కంపెనీ ని సందర్శించిన హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమాం





**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల కేంద్రంలోని డా. బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్ సి సి 37 కంపెనీ ని హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమార్ మరియు 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ ఎస్.కె. సింగ్ సిబ్బందితో కలిసి సందర్శించారు. ఎన్ సి సి క్యాడేట్స్ నుండి గాడ్ ఆఫ్ హానర్ ను స్వీకరించారు. అనంతరం ఎన్ సి సి శిక్షణా రికార్డులను, కార్యకలాపాల డైరీని, ఇతర రికార్డులను పరిశీలించారు. శిక్షణా కార్యకలాపాల గురించి ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ యాదయ్యకు వివరించారు. తదనానంతరం హైదరాబాద్ గ్రూప్ కమాండర్ కల్నల్ అనిల్ కుమార్ ఎన్ సి సి క్యాడెట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ఆర్మీ ఆఫీసర్స్ గా ఎంపికై ఉన్నతమైన దేశభక్తులుగా రాణిస్తూ నిరంతరం దేశ రక్షణ కొరకు పాటుపడాలని తెలిపారు. అంతే కాకుండా ఈ కళాశాల 1963 సంవత్సరంలో స్థాపించబడిన నాటి నుండి ఈ కళాశాలలో ఎన్ సి సి ఏర్పాటు చేయడమైనది, ఆనాటి నుండి నేటి వరకు ఎంతోమంది ఎన్ సి సి విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకున్నారు అని తెలియజేశారు. కల్నల్ ఎస్.కె. సింగ్ మాట్లాడుతూ ఉత్తమమైన పౌర సమాజాన్ని నిర్మించడంలో ఎన్ సి సి విద్యార్థులు కీలక పాత్ర వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. అప్పియ చిన్నమ్మ మరియు ఎన్ సి సి క్యాడేట్స్ పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే ములుగు బస్ స్టేషన్ పరిస్థితి






**ములుగు టౌన్, నేటిధాత్రి:**
చత్తీస్గఢ్ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు జాతీయ ప్రధాన రహదారి వాహనాల రద్దీతో నిత్యం ప్రయాణికుల తో కిటకిటలాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన ములుగు బస్ స్టేషన్ ను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ములుగు జిల్లాగా మారిన ఎక్కడేసిన గొంగడి అన్న చందంగా ఉన్నదానీ ఇక్కడి పరిస్థితి వానకాలం సమయం లో వర్ష ప్రభావం వల్ల బస్టాండ్ ప్రాంగణంలో గుంతలుగా ఏర్పడి వర్షపు నీరు చేరి దోమలు ఈగలు దుర్గంధ వాసన వెదజల్లుతూ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బస్సులు ఎక్కడానికి దిగడానికి ప్రయాణికులతో పాటు స్కూల్ పిల్లలు ఇబ్బందులు పడుతున్నారనీ 1986 లో టిడిపి ప్రభుత్వంలో దివంగ నేత మాజీ మంత్రి అజ్మీర చందులాల్ బస్టాండు కు నిధులు మంజూరు చేసి బస్టాండ్ నిర్మించారనీ ప్రయాణకులు తెలిపారు ఇప్పటివరకు ములుగు బస్ స్టేషన్ లాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఇప్పటికైనా ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లాను తో పాటు ములుగు బస్ డిపో బస్టాండ్ నిర్మాణ పనులు కు నిధులు మంజూరు చేసి డెవలప్మెంట్ చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్

**కూకట్పల్లి, నేటిధాత్రి:**
శుక్రవారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యలయము నందు అన్నదాతకు రుణమాఫీ చేసిన సందర్భముగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో పాలాభిషేఖము చేయండం జరిగింది.ఈ కార్యక్ర మములో పాల్గొన్న కొండాపూర్ కార్పోరేటర్ జనాబ్ హమీద్ప శటే ల్,శేరిలింగంపల్లి నియో జకవర్గ నాయకులు సంజీవ్ రెడ్డి,మన్నేప ల్లిసాంబశివరావు,శ్రీదేవి,హైదర్ నగర్ డివిజన్ నాయకులు వేమూరి సాంబశివరావు,నాగరాణి,శ్రీల క్ష్మీ,కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ కె ప్రైవేట్ స్కూల్ పై వేంటనే చర్యలు తీసుకోవాలి

- ఎన్ ఎస్ యుఐ జిల్లా నాయకులు మంజునాథ్
- ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డీఈవో కి వినతిపత్రం అందజేసిన ఎన్ ఎస్ యుఐ నాయకులు
- విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు కట్టించుకుంటూ మీ భద్రత ఇదేనా
- మద్యం మత్తులో ఉన్న బస్సు డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి
- ఎస్ ఆర్ కె ప్రైవేట్ స్కూల్ నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగింది
- బస్సు బోల్తాలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా ఎస్ ఆర్ కె చూసుకోవాలి






**హైదరాబాద్, నేటిధాత్రి:**
అనంతపురం నగరంలో చంద్రబాబు కొట్టాల సమీపంలోని వికాస్ నగర్ లో ఉన్నటువంటి ఎస్ ఆర్ కె ప్రైవేట్ స్కూల్ పై వేంటనే కఠిన చర్యలు తీసుకోవాలని నేడు విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో వరలక్ష్మి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యుఐ జిల్లా నాయకులు మంజునాథ్, మురళీకృష్ణ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని చంద్రబాబు కొట్టాల సమీపంలోని వికాస్ నగర్ లో ఉన్నటువంటి ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించడానికి రాప్తాడు మండలం నుంచి చెర్లోపల్లి, రామినేపల్లి, గొందిరెడ్డిపల్లి, ఎర్రగుంట, బండమీద పల్లి, మరూరు, కృష్ణాపురం గ్రామ ప్రాంతాల నుంచి ఎస్ ఆర్ కె ప్రైవేట్ బస్సులో ఎప్పటి లాగానే ప్రతిరోజు 70 నుంచి 80 విద్యార్థులను పాఠశాలకు తీసుకు వెళ్తూ ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాల వదిలిన తర్వాత ఎప్పటి లాగానే బస్సు డ్రైవర్ విద్యార్థుల గ్రామాల్లో దింపేసేవారు. గురువారం ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాల వదలడంతో ఇంటికి తీసుకువెళ్లేందుకు విద్యార్థులను ఎక్కించుకున్న బస్సు డ్రైవర్ అప్పటికే మద్యం మత్తులో ఉండి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తుండగా బస్సు వేగంగా నడపడంతో రాప్తాడు మండలం ఎర్రగుంట గ్రామ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి బస్సు బోల్తా పడటంతో బస్సులో కూర్చున్నటువంటి 80 మంది విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అందులో ఒక విద్యార్థికి తీవ్రంగా నుదుటికి రక్తం కారణంతో ముగ్గురు విద్యార్థులకు స్వల్పంగా గాయపడిన విద్యార్థులు గట్టిగా అరిచినా కూడా మద్యం మత్తులో ఉన్న బస్సు డ్రైవర్ బస్సులో ఉన్న విద్యార్థులను రక్షించకుండా బస్సు బోల్తా పడగానే మద్యం మత్తులో ఉన్న బస్సు డ్రైవర్ బస్సులో నుంచి బయటకు వచ్చి పరుగులు తీయడంతో బస్సులో ఇరుక్కుపోయి ఏడుస్తున్న విద్యార్థులను అక్కడే తోటలో పనిచేస్తున్న రైతు కూలీలు గమనించి విద్యార్థులను జాగ్రత్తగా బయటకు తీసుకొచ్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేయడంతో తమ పిల్లలను తల్లిదండ్రులు ఇంటికి తీసుకువెళ్లారని బస్సులో ఉన్న ఒక్క విద్యార్థికి నుదుటికి రక్తం రావడంతో తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకువెళ్లారని వారు అన్నారు. అదేవిధంగా ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాల చదువులు బాగా చెబుతారు అనే నమ్మకంతో తమ పిల్లలు బాగా చదువుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ కష్టపడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదువు, బస్సు సౌకర్యం బాగా ఉంటాయని నమ్మకంతోనే కష్టపడుతూ వేలాది ఫీజులు కడుతు విద్యార్థులను మారుమూల ప్రాంతాల నుంచి తల్లిదండ్రులు ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తున్నారని వారు అన్నారు. ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి సౌకర్యం లేని ప్రవేట్ పాఠశాలలో చేరేటప్పుడు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి బస్సు, పుస్తకాలు, అంటూ వేలకు వేలు ఫీజులు వేస్తూ తల్లిదండ్రుల రక్తం తాగుతున్నారని వారు మండిపడ్డారు. అదేవిధంగా గురువారం సాయంత్రం ఎర్రగుంట గ్రామం సమీపంలో బస్సు బోల్తా పడిన సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థి సంఘం నాయకులు పరిశీలించారు అని అన్నారు. అదేవిధంగా ఎస్ ఆర్ కె ప్రైవేట్ బస్సు బోల్తా పడింది అనే విషయం తెలిసినా కూడా సంఘటన స్థలానికి రాకుండా ఉండడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి సంఘటనలు ముందుకు జరగకుండా చూడాలని, అదృష్ట వశాత్తూ విద్యార్థులకు ప్రాణాపాయం తప్పింది. ఎస్ ఆర్ కె ప్రైవేట్ పాఠశాలపై మద్యం మత్తులో బస్సు డ్రైవర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతపురం విద్యాశాఖ అధికారి డీఈవో వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# చెన్నూరు నియోజకవర్గం వరద ముప్పు గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి





**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం లింగన్న పేట నుండి ఎదుల్లబందం గ్రామాల మధ్య రోడ్డు తెగిపోవడంతో గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా త్వరగా ఆ రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో ఫోన్ లో మాట్లాడిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అలాగే రాజారాం గ్రామం వద్ద బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అప్రోచ్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలనీ ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. బబ్బరు చెలుక గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో బోరు కావాలని కోరిన పాఠశాల సిబ్బంది. వెంటనే స్పందించి బోర్ వేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఏ అవసరాలున్నా తమ దృష్టికి తీసుకొస్తే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# నిరుపేద విద్యార్థికి కేంద్రమంత్రి బండి సంజయ్ చేయూత



**డేస్క్, నేటిధాత్రి:**
కథలాపూర్ మండలం అంబారిపేట గ్రామానికి చెందిన పేదింటి అమ్మాయి అంగడి జ్యోత్స్న చదువు లో తన నైపుణ్యాన్ని చాటుతూ హైదరాబాద్ లోని ఉన్నత కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం లో సీటు సంపాదించుకుంది ఇటీవల మన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారిని కలిసి ఆమె తన చదువు కోసం %ల్యాప్టాప్% అవసరం ఉందని అమ్మాయి కోరగా స్పందించి ఈరోజు అమ్మాయికి ఆధునిక టెక్నలజి తో కూడిన ల్యాప్టాప్ అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర రావు,మల్యాల మారుతి,గండ్ర విజయ్ రావు,కాసోజి ప్రతాప్,కథలాపూర్ మహేష్,రవితేజ బొర్రాగల్ల , రమేష్,కరిపె సాగర్, గంగాధర్, మనోజ్, గణేష్, కార్తీక్, గంగారెడ్డి, సతీష్ పాల్గొన్నారు

# మంత్రుల పర్యటన విజయవంతం చేయండి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి నేటిధాత్రి:**
ఈనెల 21న భూపాలపల్లి నియోజకవర్గ పర్యటనకు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, ఎంపీ కడియం కావ్య రానున్నారని పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. ఈరోజు భూపాల పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈనెల 21న భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం గణపురం మండలంలోని గాంధీనగర్, మైలారం గ్రామాల శివారులోని గుట్టలల్లో సుమారు 50 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అక్కడ జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. అనంతరం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించే భూపాలపల్లి జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్ లో మంత్రులు పాల్గొననున్నారు. ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని.సీఎస్ ఆదేశం

- ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగొద్దు
- హైదరాబాద్ నుంచి సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేటిధాత్రి:**
రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎస్ శాంతి కుమారి సూచించారు. పెద్ద వాగు వరద పరిస్థితిపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పునరావాస చర్యలపై చర్చించారు.

# పీజీ కళాశాలకు సొంత భవనాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
భూపాలపల్లి పట్టణం లోని యూనివర్సిటీ పీజీ కళాశాలకు సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయశంకర్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ లు మాట్లాడుతూ యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రారంభం అయ్యి పది సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు సొంత భవనం లేదన్నారు. సొంత భవనం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూనివర్సిటీ పీజీ కళాశాలకు ఏం స్ డబ్ల్యూ, ఎం కం, ఎం ఏ ఇంగ్లీష్ ఎంబీఏ కోర్సులు ఉన్నప్పటికీ సొంత భవనం లేకపోవడం వల్ల అడ్మిషన్లు కావడం లేదన్నారు. కళాశాలలో అడ్మిషన్లు లేకపోతే పీజీ కళాశాలను తీసివేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సొంత భవనం పూర్తయ్యేలోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు గదులను వెంటనే ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఒద్దుల సాకేత్ రెడ్డి, సాయి కృష్ణ, దిలీప్, అరవింద్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చెయ్యాలి

- వి సి కే పార్టీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అంబాల అనిల్ కుమార్ డిమాండ్.



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రం లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం సంగి చింటూ ఆధ్వర్యంలో విద్యార్థులతో విసికే పార్టీ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి అంబాల అనిల్ కుమార్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కాలేజీల్లో జూనియర్ విద్యార్థులకు మరియు డిగ్రీ విద్యార్థులకు మధ్యన భోజనం ఏర్పాటు చెయ్యాలి అని ప్రభుత్వన్ని కోరారు ,అదే విధంగా ప్రతి రోజు చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులు మధ్యాహ్నం సమయంలో తినడానికి అన్నం లేక హోటల్స్ లో బేకిరిల్లో బజ్జిల బండి దగ్గర షాపుల్లో కొనుక్కతింటున్నారు మధ్యాహ్నం తినడానికి అన్నం కోసం తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ప్రభుత్వం న్యాయం చేసి కాలేజిల్లో మధ్యాహ్నం భోజనం వెంటనే ఏర్పాటు చెయ్యాలని విద్యార్థుల పక్షణ ప్రభుత్వం ఉండాలని విద్యార్థుల భాద్యతలు పూర్తిగా ప్రభుత్వంమే చుసుకోవాలని కోరారు , కార్యక్రమంలో వి సి కె పార్టీ విద్యార్థి నాయకులు మరియు విద్యార్థులు యూవతి యూవకులు అరవింద్ శివ కుమార్ తాయ్యుబ్ డాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ పై టెలి కాన్ఫరెన్స్,

- సంబరాలు జరుపుకున్న రైతులు కాంగ్రెస్ నాయకులు,
- కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాం మండల అధ్యక్షుడు మారుతి పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్



**నిజాంపేట, నేటిదాత్రి:**
రైతు రుణమాఫీ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం అవడంతో తొలిదశలో సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణం ఉన్న మండల వ్యాప్తంగా 1791 మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమ చేయడం వలన నిజాంపేట మండల వ్యాప్తంగా రైతులు సంబరాలు మునిగిపోయారు. అనంతరం నస్కల్ గ్రామంలోని రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని టెలి కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం రైతులను ఉద్దేశించి టెలి కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అనుకున్న ప్రకారం మొదటి విడతలో లక్ష రుణమాఫీ చేశామని తెలిపారు. చివరగా రైతులు, కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ వసంత సుగుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు గణేష్, శ్రీలత, కావేరి, మాజీ ఎంపీపీ సిద్దరాములు, పంజా మహేందర్ ,మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అమర్ సేనా రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆకుల బాలయ్య, లక్ష్మా గౌడ్, వెంకటేష్ గౌడ్, లింగం గౌడ్, లక్ష్మణ్, సత్యనారాయణ, వెంకటేష్, సులేమాన్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్క నాటాలి



**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు వనమహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , 75వ వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, వాటికి ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకొని సంరక్షించాలని పేర్కొన్నారు. సమాజం లోనీ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనీ, మొక్కల పెంపకం వల్ల పచ్చదనం, హాళ్లదకరమైన వాతావరణ ఏర్పడుతుందని, భవిష్యత్ తరాల మనుగడ కోసం, కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు గాను, విరివిరిగా మొక్కలు నాటాలని కోరారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీఐ మల్లేష్ యాదవ్ ఎంపీడీవో జయ శ్రీ, ఎస్సై శ్రావణ్ కుమార్ షా ఖాన్ అటవీ శాఖ బీట్ ఆఫీసర్ విజయ పంచాయితీ కార్యదర్శి రవికుమార్, స్వచ్ఛంద సేవా సంస్థ సర్వ శరత్ కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, యు పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి టీచర్స్ నీలిమారెడ్డి , సరళ దేవి,మొగిలి ,భాస్కర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య పనుల వేగం పెంచాలి

మరిపెడ ఇన్చార్జి ఎంపీడీవో ఎం రామారావు.



**మరిపెడ నేటిధాత్రి:**
మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల నివారణ, తదితర చర్యలు తీసుకోవాలని మరిపెడ ఇన్చార్జి ఎంపీడీవో ఎం రామారావు అన్నారు. శుక్రవారం మండలంలోని గాలివారీ గూడెం ,అబ్బాయి పాలెం, తదితర గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించి గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలు, మంచినీటి కలుషితం కాకుండా జాగ్రత్త పడాలని, అవసరమైనంత బ్లీచింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, దోమల నివారణ కోసం ఫాకింగ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. మల్టీపర్పస్ వర్కర్స్ ఈ సీజన్ లో నిరంతరం గ్రామపంచాయతీకి అందుబాటులో ఉండాలని ఎలాంటి ప్రమాదాలు సంభవించిన స్పందించే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ భాగస్వామ్యం చేసుకొని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉప ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నా సిబ్బంది, తండాలు వివిధ కాలనీలు తిరిగి ప్రజలకు మందులు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీలక్ష్మి, కరోబార్ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, ఏఎన్ఎం బోడ విజయ, గ్రామస్తులు ఒంటి కొమ్ము దేవేందర్ రెడ్డి, జిన్నా లచ్చయ్య, ఆశా కార్యకర్తలు, రహేళ, మాధవి, గ్రామస్థాయి ఉద్యోగులు తదితరులు ఉన్నారు.








# నాగచైతన్య తండేల్ వాయిదా పడనుందా

టాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న తాజా ప్రాజెక్టుల్లో ఒకటి తండేల్ చందూమొండేటి దర్శకత్వంలో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో 23 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న తండేల్‌లో అక్కినేని నాగచైతన్య హీరోగా నటిస్తున్నాడు. తండేల్‌లో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. శ్రీకాకుళం అమ్మాయి సత్య పాత్ర పోషిస్తోంది. చైతూ అండ్ చందూమొండేటి టీం ఇప్పటికే లాంఛ్ చేసిన సత్య మేకింగ్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. అయితే తండేల్ విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయంటూ ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. దీనిక్కారణం డిసెంబర్ క్యూలైన్‌లో భారీ చిత్రాలుండటమేనన్న టాక్ వినిపిస్తోంది. అల్లు అర్జున్ నటిస్తోన్న పుష్ప ది రూల్, రాంచరణ్ గేమ్ ఛేంజర్, మంచు విష్ణు కన్నప్ప సినిమాలతోపాటు నితిన్ రాబిన్ హుడ్ కూడా డిసెంబర్‌లోనే రాబోతున్నాయి. ఇలా వరుస సినిమాలు లైన్‌లో ఉన్న నేపథ్యంలో తండేల్‌ను 2025 జనవరిలో లేదా ఫిబ్రవరిలో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారని తెగ చర్చ నడుస్తోంది. మరి ఈ విషయంపై మేకర్స్ నుంచి ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న తండేల్ ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు తెరకెక్కిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే మేకర్స్ తండేల్ నుంచి లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు.



# అవన్నీ అవాస్తవాలు

'పుష్ప-2' సినిమా విషయంలో వినిపిస్తున్న నెగిటివ్ వార్తల్లో నిజం లేదని చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ ప్రకటించింది. వివరాల్లోకెళ్తే ఈ సినిమా షూటింగ్ ఆలస్యం అవుతుండటంతో దర్శకుడు సుకుమార్ పనితీరుపై అల్లు అర్జున్ అసంతృప్తితో ఉన్నారని, సినిమా షూటింగ్ కూడా ఆగిపోయిందని, 'పుష్ప' పాత్ర కోసం పెంచిన గడ్డాన్ని బన్నీ ట్రిమ్ చేసుకున్నది కూడా ఇందుకేనని పలు కథనాలు వెబ్ మీడియాలో కనిపిస్తున్నాయి. వీటిని చిత్రబృందం ఖండించింది. పుష్ప-2' విషయంలో అలాంటి వాటికి ఏమాత్రం తావు లేదని, సుకుమార్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నారని, అనుకున్నట్టే డిసెంబర్6న 'పుష్ప-2' ఎట్టిపరిస్థితుల్లో విడుదల చేస్తామని మేకర్స్ చెప్పారు. ఇదిలావుంటే.. ఈ నెల 25 నుంచి 'పుష్ప -2' కొత్త షెడ్యూల్ మొదలు కానున్నదట. ఈ నెల 28 నుంచి బన్నీ షూటింగ్‌లో పాల్గొంటారని, ఈ షెడ్యూల్‌లోనే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తారని సమాచారం. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ స్వరాల ందిస్తున్న విషయం తెలిసిందే.



# విడుదల తేదీ ప్రకటించిన 'తంగలాన్'

కోలీవుడ్‌తో పాటు పాన్ ఇండియా ప్రేక్షకుల ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ చిత్రాలలో తంగలాన్ ఒకటి. తమిళ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు 'కబాలి', 'కాలా', 'సర్పట్ట పరంపర' చిత్రాల ఫేమ్ పా. రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ రావడంతో పాటు సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. అయితే ఈ సినిమా విడుదల తేదీ ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే మూవీ విడుదల తేదీని చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాను మొదట ఈ ఏడాది జనవరి 26 విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. అనుకోని కారణాల వలన వాయిదా పడింది. ఇక ఆ తర్వాత ఫిబ్రవరిలో విడుదల చేద్దామనుకున్నారు మేకర్స్. కానీ అప్పుడు కూడా ఈ సినిమాకు కలిసి రాలేదు. దీంతో తాజాగా ఇండిపెండెన్స్ కానుకగా తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఆగష్టు 15న డబల్ ఇస్మార్ట్‌తో పాటు బాలీవుడ్ నుంచి స్త్రీ 2 వస్తుంది. ఇక అదే రోజు తంగలాన్ కూడా వస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద ఈ మూడు సినిమాలకు క్లాష్ ఏర్పడే అవకాశం ఉంది. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొతు ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తుండగా.. 'సర్పట్ట పరంపర' ఫేమ్ పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీ రోల్స్ పోషిస్తున్నారు.



# జాన్వీకపూర్‌కు అస్వస్థత

బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అస్వస్థతకి గురయ్యింది. ఆహారం కల్తీ కావడమే ఆమె అనారోగ్యానికి కారణం. ప్రస్తుతం ఆమె ముంబాయిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నది. ఈ విషయాన్ని ఆమె తండ్రి బోనీ కపూర్ వెల్లడించారు. జాన్వీ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని, రెండ్రోజుల్లో ఆమెను డిశ్చార్జ్ చేసే అవకాశం కూడా ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ బాలీవుడ్ సినిమాలతో పాటు తెలుగు సినిమాల్లో కూడా నటిస్తూ బిజీబిజీగా ఉన్నది.

# 24ఏండ్ల జీవితం మట్కా

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా రూపొందుతోన్న పీరియాడిక్ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'మట్కా'. కరుణకుమార్ దర్శకుడు. డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మాతలు. 1958 నుంచి 1982వరకూ అంటే, ఇరవైనాలుగేండ్లపాటు సాగే కథతో, ఊహించని మలుపులతో సాగే చిత్రమిది. ఇప్పటికే హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో కీలకమైన భారీ షెడ్యూల్ పూర్తయింది. పాతకాలం నాటి వైజాగ్‌ని తలపించేలా నిర్మించిన మ్యాసీవ్ సెట్‌లో కథలోని కీలక సన్నివేశాలతోపాటు, భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌నీ.. అలాగే రెట్రో థీమ్ సాంగ్స్‌ని మేకర్స్ చిత్రీకరించారు. ప్రమోషన్‌లో భాగంగా ఇందులో ఓ కథానాయికగా నటిస్తున్న నోరా ఫతేహీ పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. నోరా డాన్సులు సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని, ముఖ్యంగా జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో చేసిన పాటను నంబర్ ఆఫ్ డాన్సర్‌తో గ్రాండ్‌గా షూట్ చేశామని, ప్రస్తుతం కొత్త షెడ్యూల్ వైజాగ్‌లో శరవేగంగా జరుగుతున్నదని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి మరో కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో నవీన్‌చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిశోర్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఏ.కిశోర్‌కుమార్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్.



# తెలివైన సమాధానమిచ్చింది

రచయిత, సహాయ దర్శకుడు రాహుల్ మోడితో నటి శ్రద్ధాకపూర్ అనుబంధంలో ఉన్నట్టు చాలా రోజులుగా బీటౌన్‌లో ప్రచారం జరుగుతున్నది. అతనితో కలిసి శ్రద్ధా దిగిన సెల్ఫీలు కూడా సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి. 'తూ ఝూఠీ మై మక్కార్' సినిమా టైమ్‌లో వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించిందని, త్వరలో ఈ జంట పెళ్లి పీటలు ఎక్కనున్నారని కథనాలు కూడా వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో తన తాజా చిత్రం 'స్త్రీ 2' ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రద్ధకు ఓ విలేకరి ద్వారా తన పెళ్లికి సంబంధించిన ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె తెలివిగా, 'స్త్రీ 2' చిత్రంలోని తన పాత్ర గురించీ, తన గురించీ ఒకే సమాధానం చెప్పేసింది. 'స్త్రీ తనకు ఇష్టమైనప్పుడు ఇష్టమైన వాడ్ని పెళ్లిచేసుకుంటుంది.' అంటూ సింపుల్‌గా తేల్చేసింది శ్రద్ధ. ఇక ఆమె తాజా సినిమా 'స్త్రీ2' విషయానికొస్తే, ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. అమర్ కౌశిక్ ఈ చిత్రానికి దర్శకుడు.



# బాలీవుడ్‌లో రామ్ టీం డబుల్ ఇస్మార్ట్ ప్లాన్



టాలీవుడ్ మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి డబుల్ ఇస్మార్ట్ పూరీజగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తోంది. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలో ప్రమోషన్స్ ప్లాన్ చేస్తోంది పూరీ టీం. తాజా టాక్ ప్రకారం బాలీవుడ్‌లో డబుల్ ఇస్మార్ట్ ప్రమోషన్స్‌కు రెడీ అవుతున్నారని, ముంబైలో ఓ భారీ ఈవెంట్‌ను నిర్వహించేందుకు రెడీ అవుతుండగా చిత్రయూనిట్ ఇందులో పాల్గొనబోతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఇస్మార్ట్ శంకర్‌కు స్పీకర్ అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరోసారి వర్క్ చేస్తుండటం అంచనాలు భారీగానే ఉన్నాయి. డబుల్ ఇస్మార్ట్‌లో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది. మాస్ మ్యూజిక్ జాతరలో భాగంగా ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన మార్ ముంతా చోడ్ చింతా సాంగ్ సాంగ్స్‌కు నెట్టింట మంచి స్పందన వస్తోంది.










తాజాగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు.

# 250 మంది హెూం గార్డుల దీన గాథ

# సీఎం రేవంత్ వీరి బతుకులు మీరైనా మార్చండి

## ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగులు ...సొంత రాష్ట్రంలో నిరుద్యోగులు




















హైదరాబాద్,నేటిధాత్రి:

ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగులు...సొంత రాష్ట్రంలో నిరుద్యోగులు! అవును..వినడానికి వింతగా వున్నా..ఇది నూటికి నూరు పాళ్లు నిజం. ఉమ్మడి రాష్ట్రంలో వాళ్లు హెూం గార్డు ఉద్యోగాలు చేశారు. తెలంగాణ వస్తే వారికి మంచి రొజులొస్తాయని కలలుగన్నారు. భవిష్యత్తు ఆశాజనకంగా వుంటుందని ఆశపడ్డారు. జీతాలు పెరిగి తమ జీవితాలలో వెలుగులు నిండుతాయని ఆశించారు. కానీ ఆ కలలు కల్లలయ్యాయి. వున్న కొలువులు ఊడిపోయాయి. జీవితాలు వీధిన పడ్డాయి. బతుకులు ఆగమయ్యాయి. జై తెలంగాణ అన్నందుకు జీవితాలు తారుమారయ్యాయి. అయ్యో మా జీవితాలు ఇలా అయ్యాయని రోధిస్తుంటే కేసిఆర్ ఆదుకుంటానన్నాడు. కొలువులు ఇస్తామన్నాడు. సానుభూతి మొసలి కన్నీరు కార్చాడు. తమ జీవితాలను కూడా రాజకీయంగా వాడుకున్నాడు. ప్రతిసారీ రేపు, మాపు అనుకుంటూ పదేళ్ల మా జీవితాన్ని ఆవిరి చేశాడు. చివరిదాక ఆశ పెట్టి నిండా ముంచాడు. అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ ఆదుకుంటామని మభ్యపెట్టిన వాళ్లే...చివరికి ఆగం చేసిన వాళ్లే...

### ఇంతకీ ఎం జరిగింది:

వాళ్లు 250 మంది హెూ గార్డులు. ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లకు పైగా కొలువులు చేశారు. తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న సమయంలో సకల జనులతో పాటు వీళ్లు గొంతు కలిపారు. అదే పాపమైంది. జీవితాలకు శాపమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగులంతా జై తెలంగాణ అన్నారు. వాళ్లను కూడా రెచ్చ గొట్టారు. తెలంగాణ వస్తే మీ బతుకులు మారుతాయన్నారు. లేకపోతే ఉద్యమ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. దాంతో విధి నిర్వహణలో లేని సమయంలో జై తెలంగాణ అన్నారు. ఈ విషయం అప్పటి ఉమ్మడి పాలకులకు సమాచారం అందింది. వాళ్ల ఉద్యోగాలకు ఎసరొచ్చింది. కొలువులు పోయి రోడ్డున పడాల్సిన గతి వచ్చింది. అప్పుడు మేమున్నామంటూ మా ప్రయత్నాలు చెసుకోనివ్వకుండా తెలంగాణ రాగానే మీ కొలువులు మీ వస్తాయని నమ్మించారు. తెలంగాణ ఉద్యమంలో మమేకమయ్యేలా చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్ఎస్ నేతలు చేద్దాం... చూద్దామంటూ కొంత కాలం గడిపారు. ఓపిక పట్టమంటూ చెప్పుకుంటూ వచ్చారు. అప్పటి మంత్రులు అయిపోతుంది...అంటూ కాలయాపన చేశారు. రెండోసారి కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖం చాటేశారు. కొలువులిస్తామని చెప్పి కేసిఆర్ మోసం చేశారు: ముమ్మాటికీ ఇది మోసమే! కేసిఆర్ ముఖ్యమంత్రి అయిన కొత్తలో తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని మాటిచ్చారు. అసెంబ్లీలో కూడా గుర్తు చేశారు. నష్టపోయిన వారందరికీ తెలంగాణ పునర్నిర్మాణంలో న్యాయం జరుగుతుందని చెబుతూ వచ్చారు. కొంత కాలానికి హెూం గార్డులను మర్చిపోయారు.

### గతంలో నేటిధాత్రిలో పలు కథనాలు:

గతంలో నేటిధాత్రిలో అనేక సార్లు రాయడం జరిగింది. ఈ హెూం గార్డుల జీవితాలపై నేటిధాత్రి అప్పట్లో వరుస కథనాలు రాసింది. అప్పటి మంత్రుల వివరణలు కూడా తెలుసుకున్నది. వారి దృష్టికి అనేక సార్లు నేటిధాత్రి హెూం గార్డులు పడుతున్న బాధలు వివరించే ప్రయత్నం చేసింది. ఎమ్మెల్యే దృష్టికి కూడా అనేక సార్లు తీసుకెళ్లడం జరిగింది. వాళ్లు చూద్దాం... చేద్దామన్నారు. చేతులెత్తేశారు. గత ప్రభుత్వ హయాంలో ములుగు ఎమ్మెల్యే, మంత్రి సీతక్క అప్పటి పాలకుల దృష్టికి హెూం గార్డుల విషయం తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో మీడియా సెంటర్ వద్ద హెూం గార్డుల పరిస్థితి తెలంగాణ ప్రజలందరికీ తెలిసేలా చేశారు. దాంతో తమ ప్రభుత్వంపై మరింత వ్యతిరేకత పెరుగుతుందని భయపడిన అప్పటి కొందరు మంత్రులు కేసిఆర్‌ను నచ్చ చెబుతమని మాయ మాటలు చెప్పారు. మీడియాకెక్కొద్దని సూచించారు. గత ప్రభుత్వంలో మంత్రిగా పని చేసిన శ్రీనివాస్ గౌడ్ హెూం గార్డుల యూనియన్‌కు అధ్యక్షుడు. బిఆర్ఎస్ పదేళ్లు అధికారంలో వున్నప్పుడు

- జై తెలంగాణ అన్నందుకు ఊడిన కొలువులు.
- తెలంగాణ వచ్చినా తరిగి పోస్టింగులు రాని నిర్భాగ్యులు.
- ఒకప్పుడు హెూం గార్డులు...కొలువులు పోయి వీధిన పడ్డారు.
- కొలువులిస్తామని చెప్పి కేసిఆర్ మోసం చేశారు.
- వారి జీవితాలు నిలబెట్టండి.
- ఎన్నో ఏళ్ల ఎదురుచూస్తున్నారు కనికరించండి.
- గత ప్రభుత్వం ఆదుకుంటామని మోసం చేసింది.
- జై తెలంగాణ అన్నందుకు వారి జీవితాలకు చీకటి మిగిలింది.
- కాంగ్రెస్ వస్తే మా బతుకులు మారుతాయని ఆశించారు.
- కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడ్డారు.
- వాళ్లు అండగా వుంటామని మాటిచ్చారు.
- గత పాలకులు వాళ్లను పదేళ్లు తిప్పుకున్నారు.
- ఇదిగో..అదిగో అని వారి జీవితాలతో ఆడుకున్నారు.
- ఇక మీ మీదే ఆశ...మీరే వాళ్లకు భరోసా!
- ప్రతిపక్షంలో వున్నప్పుడు సహకరించింది మీరు.
- అప్పుడు అసెంబ్లీలో చర్చకు తెచ్చారు.
- కాళ్లరిగేలా తిరిగి అలసిపోయారు. కనికరించండి.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే ఆశలు పెట్టుకొని బతుకుతున్నారు.
- గతంలో నేటిధాత్రిలో అనేక సార్లు రాయడం జరిగింది.
- రాసిన ప్రతిసారీ గత పాలకులు ఆదుకుంటామన్నారు. మోసం చేశారు.
- కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు అప్పటి పాలకులను నిలదీసింది.
- వారి జీవితాలను నిలబెట్టాలని కోరింది.
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రస్తావించారు.
- మంత్రి సీతక్క గతంలో పాలకుల దృష్టికి తీసుకెళ్లారు.
- పిసిసి. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు.
- వాళ్లకు న్యాయం జరగాలని కోరారు.
- తాజాగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం ఇచ్చారు.
- ఇంకా తిరగడానికి వారిలో జీవం లేదు.
- **తనువు చాలించాలని కూడా ఓ అభాగ్యుడు ప్రయత్నం చేశాడు.**

సాయపడలేదు. కానీ ఇటీవల హెూం గార్డులకు న్యాయం చేయాలంటూ మీడియా సమావేశం ఏర్పాటు చేశాడు. చేతిలో అధికారం వున్ననాడు చేయలేదు. ఇప్పుడు మీ గురించి పోరాటం చేస్తానని వారిని మళ్ళీ నమ్మించాలని చూశాడు. తాజాగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి హెూం గార్డులు వినతిపత్రం ఇచ్చారు. ఇటీవల హెూం గార్డులు పిసిసి ఉపాధ్యక్షుడు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డిని కలిశారు. మళ్ళీ మొరపెట్టుకున్నారు. వెంటనే ఆయన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వద్దకు ఈ హెూం గార్డులను తీసుకెళ్లారు. గతంలో తమ సమస్యలు అసెంబ్లీ వినిపించిన సంగతి గుర్తు చేశారు. తమకు మీరే సాయం చేయాలని వేడుకున్నారు. తప్పకుండా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని మాట ఇచ్చారు. ఇంకా తిరగడానికి వారిలో జీవం లేదు. ఇప్పటికే పదేళ్లుగా ఎక్కేగడప, దిగే గడప అన్నట్లు వాళ్లు కలవని నాయకుడు లేదు. కాళ్లు మొక్కని అధికారి లేదు. ఎదురైన దేవుడికల్లా మొక్కారు. గుళ్లు గోపురాలు తిరిగారు. కొలువులొస్తే మొక్కలు చెల్లించుకుంటామన్నారు. పూజలు చేశారు. తనువు చాలించాలని కూడా ఓ అభాగ్యుడు ప్రయత్నం చేశాడు. హెూం గార్డులలో ఓ వ్యక్తి ఉద్యోగం రాదన్న నైరాశ్యంతో ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించడం వల్ల అతని ప్రాణాలు నిలిచాయి.

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే ఆశలు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే హెూం గార్డులు ఆశలు పెట్టుకున్నారు. ప్రజా పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని బలంగా నమ్ముతున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత ప్రభుత్వం రైతులను మోసం చేస్తే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణ మాఫీ చేసి రైతన్నలకు కానుకనిచ్చింది. వారికి అప్పుల బారం లేకుండా చేసింది. లక్షలాది కుటుంబాలలో పండుగ తెచ్చింది. అలాగే తమ జీవితాలలో కూడా రేవంత్ రెడ్డి వెలుగులు నింపుతారని ఆశిస్తున్నారు. మా బతుకులు మీరైనా మార్చండి! అని వేడుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు చెందిన వాళ్లు కూడా ఈ 250 మందిలో సుమారు 30 మంది వున్నారు. వారి జీవితాలు నిలబెట్టండి. ఎన్నో ఏళ్లుగా వారు కోల్పోయిన కొలువులు ఇగ వస్తాయని, అగ వస్తాయని ఎదురుచూస్తున్నారు. మీరైనా కనికరించండి. వారిని ఆదుకోండి. ఇప్పటికే దశాబ్దానికి పైగా ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోయారు. బిఆర్ఎస్ నాయకులను నమ్ముకొని మోసపోయారు. దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఒక రోజు కూలీ చేసుకుంటూ, మరో రోజు నాయకులను కలుస్తూ కొలువుల మీద ఆశతో బతుకుతున్నారు. కుటుంబాలు అర్ధాకలితో జీవనం సాగిస్తున్నారు. పిల్లలను చదివించుకోలేక, వారికి ఉన్నతమైన భవిష్యత్తును అందించలేక సతమతమౌతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మా బతుకులు మారుతాయని ఆశించారు. తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో వున్న ఈ హెూం గార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదే ఆశలు పెట్టుకొని బతుకుతున్నారు. ఆశ...మీరిచ్చే భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా వారికి ఓ దారి దొరికితే వందల కుటుంబాలకు అండ దొరుకుతుంది. తమ జీవిత లక్ష్యం ఖాకీ డ్రెస్ అని పోలీసు కాలేకపోయినా హెూం గార్డు జీవితాలతో యూనిఫాం వేసుకొని మురిసిపోయారు. విధులు నిర్వహిస్తూ గర్వపడ్డారు. సమాజ సేవకు అంకితమైనందుకు ధన్యులమని పొంగిపోయారు. కానీ గత పాలకులు నమ్మించి మోసం చేశారు. తెలంగాణ పేరు చెప్పి గెలిచారు. తెలంగాణ కోసం జీవితాలను, కొలువులను త్యాగం చేసిన హెూం గార్డుల జీవితాలలో చీకట్లు నింపారు. కనీసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద కోటి ఆశలు పెట్టుకున్నారు. కొలువులొస్తాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999